తెలుగు దినపత్రిక

https://aksharagalam.com

# అక్షరగళం

నిజం.. నిర్భయంగా

హైదరాబాద్ | పేజీలు 8 /aksharagalam.com సంపుటి : 14 సంచిక : 8 వెల : 3/-


## అమెరికాతో ఒప్పందం ఎఫెక్ట్.. 48 గంటల్లో 15 లక్షల మంది యూజర్లను కోల్పోయిన ఓపెన్ఏఐ

సామ్ ఆల్ట్ మన్ నేతృత్వంలోని ఓపెన్ఏఐ తన ఏఐ మోడళ్లను ఉపయోగించుకోవడానికి అమెరికా డిపార్ట్‌మెంట్ ఆఫ్ డిఫెన్స్‌కు అనుమతించడంతో ఆ సంస్థకు ఎదురుదెబ్బ తగిలింది. అమెరికా రక్షణ శాఖలో తమ ఏఐ మోడల్స్ వినియోగానికి ఓపెన్ఏఐ పెంటగాన్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందం కుదిరిన 48 గంటల్లో ఆ సంస్థకు చెందిన ఏఐ చాట్‌బాట్ చాట్‌జీపీజీ నుంచి 15 లక్షల మంది వినియోగదారులు వైదొలిగారు. అయితే ఇందుకు సంబంధించి సంస్థ నుంచి అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. మిలటరీ ఆపరేషన్‌లలో ఏఐ వినియోగానికి మద్దతు ఇవ్వడం పట్ల యూజర్లు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఓపెన్ఏఐని వీడటంతో పాటు కొంతమంది సబ్‌స్క్రిప్షన్ రద్దు చేసుకుంటున్నారు.



## అదనంగా ఐపీఎస్‌లను కేటాయించండి

### 83 మంది నుంచి 105కు పెంచండి

- కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి
- మావోయిస్టుల లొంగుబాటు తదితర అంశాలపై చర్చలు
- ఇటీవల నక్సల్స్ లొంగుబాటు తదితర విషయాల ప్రస్తావన
- సిఎంను, డిజిపి బృందాన్ని అభినందించిన అమిత్ షా

**న్యూఢిల్లీ,** :తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి న్యూఢిల్లీ పర్యటన బిజీ బిజీగా సాగుతోంది. బుధవారం రాత్రి కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాతో తెలంగాణ రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా ఐపీఎస్ అధికారులను కేటాయించాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర విభజన అనంతరం 2016లో మొదటి క్యాడర్ రివ్యూ జరిగిందని..తర్వాత 2021లో జరగాల్సిన రివ్యూ చాలా ఆలస్యంగా 2025లో జరిగిందని తెలిపారు. ఆ సమయంలోనూ కేవలం ఏడుగురు ఐపీఎస్ అధికారులను మాత్రమే తెలంగాణకు కేటాయించారని వివరించారు. బుధవారం రాత్రి ఢిల్లీలో అమిత్‌షాతో సీఎం భేటీ అయ్యారు.

## ఇరాన్‌పై యుద్ధం నిలిపివేయాలన్న రష్యా, చైనా... వారి మాటలు పట్టించుకోవాల్సిన అవసరంలేదన్న అమెరికా



- ఇరాన్‌తో యుద్ధాన్ని తీవ్రతరం చేసిన అమెరికా.. దాడులు ఆపాలన్న రష్యా, చైనా విజ్ఞప్తిని తిరస్కరణ
- ఇరాన్ అణు, సైనిక సామర్థ్యం నాశనమే లక్ష్యమని ప్రకటన.. ఇప్పటికే 2,000కు పైగా లక్ష్యాలను ఛేదించినట్లు వెల్లడి

## రాజ్యసభకు నితీశ్ కుమార్?

### బీహార్ రాజకీయాల్లోకి తనయుడి రాక

**పాట్నా, ప్రభాత సూర్య** :బిహార్ రాజకీయాలు కీలక మలుపు తిరగబోతున్నాయని తెలుస్తోంది. తాజా ప్రచారం చూస్తుంటే ఔననే అనిపిస్తోంది. బిహార్ సీఎంగా ఉన్న నితీష్ కుమార్ సీఎం పదవికి రాజీనామా చేసి, రాజ్యసభకు వెళ్లబోతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇదే నిజమైతే బిహార్ రాజకీయాల్లో సంచలనం రేగడం ఖాయం.







## రాజ్యసభకు వేం నరేందర్‌రెడ్డి

- ఇప్పటికే ఖరారైన అభిషేక్ మను సింఘ్వీ అభ్యర్థిత్వం
- జూమ్ సమావేశంలో తుది నిర్ణయం
- సీఎం పట్టుదలకే అధిష్టానం గౌరవం
- గురువారం నామినేషన్లు దాఖలు చేసే అభ్యర్థులు

న్యూఢిల్లీ: తెలంగాణ నుంచి రాజ్యసభకు పోటీ చేసే అభ్యర్థుల ఎంపికపై కాంగ్రెస్‌లో నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. సుదీర్ఘ చర్చల అనంతరం పార్టీ అధిష్టానం ఇద్దరు అభ్యర్థులను ఖరారు చేసింది. జాతీయ స్థాయి నేత, సీనియర్ న్యాయవాది ూఎష్ట్రఅంష్ట్రవని మీుఅబ ాఆఅస్త్రష్ట్రజఆ అభ్యర్థిత్వం ఇప్పటికే నిర్ణయించగా, రాష్ట్రానికి చెందిన సీనియర్ నేత వేం నరేందర్‌రెడ్డికి కూడా అవకాశం కల్పించింది. అభ్యర్థుల ఎంపికకు ముందు ఢిల్లీలో ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకున్నాయి. ముఖ్యమంత్రి స్వయంగా ఢిల్లీకి చేరుకుని పార్టీ పెద్దలతో చర్చలు జరిపారు. ఏఐసీసీ అధ్యక్షుడు మీుశ్రీశ్రీఅఝుతీయబఅ ఖష్ట్రుతీస్త్రవ, సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శి ఖ. జ. ఎవఅబస్త్రశీజుఖశ్రీ తదితరులతో జూమ్ ద్వారా సమావేశమై అభ్యర్థుల ఎంపికపై మంతనాలు సాగించారు. ఈ సమావేశంలో ప్రధానంగా వేం నరేందర్‌రెడ్డి, దొమ్మాటి సాంబయ్య, వినయ్‌కుమార్ పేర్లపై చర్చ జరిగినట్లు సమాచారం. జాతీయ నాయకత్వం ఒక దశలో వినయ్‌కుమార్ వైపు మొగ్గు చూపినప్పటికీ, రాష్ట్ర రాజకీయ సమీకరణాలు, సీనియారిటీ అంశాలను ప్రస్తావిస్తూ సీఎం రేవంత్‌రెడ్డి వేం నరేందర్‌రెడ్డి పేరును బలంగా ప్రతిపాదించినట్లు తెలిసింది. సుదీర్ఘ చర్చల అనంతరం సీఎం పట్టుదలకే అధిష్టానం గౌరవం ఇచ్చినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. చివరికి జాతీయ కోటాలో అభిషేక్ మను సింఘ్వీతోపాటు వేం నరేందర్‌రెడ్డి పేరును ఖరారు చేసింది. నిర్ణయం అనంతరం పార్టీ పెద్దలు స్వయంగా వేం నరేందర్‌రెడ్డికి ఫోన్ చేసి సమాచారం అందజేసి అభినందనలు తెలిపినట్లు తెలిసింది. అధికారిక ప్రకటన త్వరలో వెలువడనుండగా, ఖరారైన అభ్యర్థులు గురువారం తమ నామినేషన్లు దాఖలు చేయనున్నారు.

# ఇరాన్ బాంబుల వర్షం!

## ఎడతెరిపి లేని దాడులతో విరుచుకుపడ్డ ఇజ్రాయెల్, అమెరికా

- ఇరాన్ అణు ప్రాజెక్టు కేంద్రం ధ్వంసం
- ఇజ్రాయెల్, గల్ఫ్ దేశాలపై ఇరాన్ ప్రతిదాడులు
- దుబాయ్‌లోని యూఎస్ రాయబార కార్యాలయంపై దాడి
- సౌదీ రాయబార కార్యాలయంపై, రిఫైనరీపై మళ్లీ దాడికి యత్నం
- టర్కీపై దాడులకు దిగిన ఇరాన్ పశ్చిమాసియాను లక్ష్యం చేసుకుంటాం
- సైనిక, ఆర్థిక వ్యవస్థల్ని నాశనం చేస్తాం
- రివల్యూషనరీ గార్డ్ తీవ్ర హెచ్చరికలు





## 4 దశల్లో ఆరోగ్యశాఖ కార్యక్రమాలు

- కూటమి వచ్చాకనే పెట్టుబడుల రాక
- ఉద్యోగాలు, మౌలిక సదుపాయాల కల్పన
- విద్యాశాఖలో ఐటితో పాటు ఎఐ వినయోగం
- మధ్య తరగతి, పేదవారికి యూనివర్సల్ హెల్త్ స్కీమ్
- పేదల వైద్యం కోసం ఒక్కొక్కరికి 20లక్షల వరకు ఖర్చు
- ప్రతి నియోజకవర్గంలో 100 పడకల ఆస్పత్రులు
- 20లక్షల ఉద్యోగాల కల్పన హామీ దిశగా ప్రణాళిక
- అసెంబ్లీలో పలు అంశాలపై సుదీర్ఘంగా మాట్లాడిన చంద్రబాబు

## యంగ్ ఇండియా స్కూల్స్ టెండర్లలో అవినీతి

- త్వరలోనే వివరాలు బయటపెడతాం
- జర్నలిస్టుల హెల్త్ స్కీమ్‌ను పక్కన పెట్టారు
- మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు



**హైదరాబాద్, ప్రభాత సూర్య :** యంగ్ ఇండియా స్కూల్స్‌లో జరిగిన అవినీతి అంతా ఇంతా కాదు.. అన్ని ఆధారాలు ఉన్నాయి. త్వరలో అన్ని బయట పెడుతానని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు.



## జైలు నుంచి విడుదలయిన బాల్క సుమన్

- క్యాతన్‌పల్లిలో మంత్రి వివేక్ గూండాగిరీ
- బాల్క సుమన్ ఫైర్

## ప్రాజెక్టులపై మంత్రులు, అధికారులతో సచివాలయంలో సమీక్ష

### త్వరలోనే స్వయంగా డ్యామ్ ను సందర్శిస్తా.. ప్రాజెక్టుల భూసేకరణకు 5000 కోట్లు

- జూన్ 2 నాటికి భూసేకరణ పూర్తి
- పాలెం వాగు ప్రాజెక్ట్ గేట్లు,రెగ్యులేటర్ సమస్యలను పరిష్కరిస్తా
- ప్రాజెక్ట్ పరిస్థితిని క్షేత్రస్థాయిలో వెళ్లి సమీక్షించండి
- అధికారులకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాలు



**హైదరాబాద్** :సింగూర్ డ్యామ్ భద్రత ప్రభుత్వానికి అత్యున్నత ప్రాధాన్యమని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

# ఇరాన్‌పై యుద్ధం నిలిపివేయాలన్న రష్యా, చైనా...

# వారి మాటలు పట్టించుకోవాల్సిన అవసరంలేదన్న అమెరికా

**ఇరాన్‌తో యుద్ధాన్ని తీవ్రతరం చేసిన అమెరికా.. దాడులు ఆపాలన్న రష్యా, చైనా విజ్ఞప్తిని తిరస్కరణ**

**ఇరాన్ అణు, సైనిక సామర్థ్యం నాశనమే లక్ష్యమని ప్రకటన.. ఇప్పటికే 2,000కు పైగా లక్ష్యాలను ఛేదించినట్లు వెల్లడి**

**యుద్ధం ఇంకా తొలిదశలోనే ఉందని స్పష్టం చేసిన పెంటగాన్**

ఇరాన్‌తో కొనసాగుతున్న యుద్ధంలో కాల్పుల విరమణ పాటించాలంటూ రష్యా, చైనా చేసిన విజ్ఞప్తులను అమెరికా తోసిపుచ్చింది. ఈ ఘర్షణ పూర్తిగా టెహ్రాన్ అణు కార్యక్రమం, సైనిక సామర్థ్యాలను లక్ష్యంగా చేసుకుని సాగుతోందని, ఇందులో ఇతరుల ప్రమేయం అవసరం లేదని స్పష్టం చేసింది. బుధవారం నాడు పెంటగాన్‌లో జరిగిన మీడియా సమావేశంలో అమెరికా యుద్ధ కార్యదర్శి పీట్ హెగ్సెత్ మాట్లాడారు. ఈ విషయంలో బీజింగ్ లేదా మాస్కోతో తాము చర్చించడం లేదని, ప్రస్తుత ఘర్షణలో వారి ప్రమేయం ఏమాత్రం లేదని ఆయన తేల్చిచెప్పారు. "వారికి నేనిచ్చే సందేశం ఏమీ లేదు.. ఈ విషయంలో వారి మాటలు పట్టించుకోవాల్సిన అవసరమే లేదు" అని హెగ్సెత్ వ్యాఖ్యానించారు. 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ' పేరుతో అమెరికా సైన్యం చేపట్టిన దాడులు నాలుగో రోజుకు చేరుకున్నాయి. ఈ ఆపరేషన్‌లో భాగంగా ఇరాన్ క్షిపణి వ్యవస్థలు, నౌకాదళ ఆస్తులు, సైనిక మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకుంటున్నారు. జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ ఛైర్మన్, జనరల్ డాన్ కెయిన్ మాట్లాడుతూ.. ఇప్పటివరకు 2,000కు పైగా లక్ష్యాలను ఛేదించినట్లు తెలిపారు. ఈ దాడుల వల్ల ఇరాన్ క్షిపణి ప్రయోగాలు 86 శాతం తగ్గాయని వివరించారు. అణు కార్యక్రమంపై ఇరాన్ నిజాయతీగా చర్చలు జరపడం లేదని తమ నిఘా వర్గాలు నిర్ధారించుకున్న తర్వాతే ఈ సైనిక చర్య ప్రారంభించినట్లు అమెరికా అధికారులు చెబుతున్నారు. ఇరాన్ వద్ద తమపైకి ఎక్కుపెట్టిన వేలాది క్షిపణులు ఉన్నాయని హెగ్సెత్ ఆరోపించారు. ఈ ఆపరేషన్ లక్ష్యం ఇరాన్ సైనిక శక్తిని నిర్వీర్యం చేయడమేనని అమెరికా స్పష్టం చేసింది. ఇరాన్ క్షిపణి, డ్రోన్ దాడులనుంచి రక్షణ కోసం సౌదీ అరేబియా, యూఏఈ, ఖతార్, బహ్రెయిన్, జోర్డాన్ వంటి మధ్యప్రాచ్య దేశాలు సహాయం అందిస్తున్నాయని పెంటగాన్ వెల్లడించింది. అయితే, ఈ యుద్ధంలో ప్రాథమికంగా పైచేయి సాధించినప్పటికీ, ఇది ఇంకా తొలిదశలోనే ఉందని అమెరికా అధికారులు హెచ్చరిస్తున్నారు. "మనం 100 గంటల యుద్ధంలో ఉన్నాం. ఇది ఇంకా చాలా ప్రాథమిక దశ" అని జనరల్ కెయిన్ పేర్కొన్నారు.



# ప్రాజెక్టులపై మంత్రులు, అధికారులతో సచివాలయంలో సమీక్ష

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్ మహానగరానికి ప్రాణాధారంగ నిలిచిన సింగూర్ ప్రాజెక్టు పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటుందని ఆయన తెలిపారు. స్వయంగా తాను సింగూర్ ప్రాజెక్టును సందర్శించి పరిస్థితిని పూర్తిస్థాయిలో సమీక్షిస్తానని ఆయన ప్రకటించారు. బుధవారం ఉదయం సహచర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ధనసరి అనసూయ సితక్క,వివేక్ వెంకటస్వామి లతో కలసి డాక్టర్ బి.ఆర్.అంబెద్కర్ సచివాలయంలో ఆయన నీటిపారుదలశాఖ ఇంజినీర్లతో ఉన్నత స్థాయిలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జంటనగరాలకు తాగునీటిని సరఫరా చేస్తూ, పరిసర ప్రాంతాలకు సాగునీరూ అందిస్తున్న సింగూర్ ప్రాజెక్టును పరిరక్షించడంతో పాటు పునరుద్ధరణ విషయంలో ఎటువంటి రాజీ ఉండబోదని ఆయన స్పష్టం చేశారు. జాతీయ ఆనకట్ట భద్రతా సంస్థతో పాటు, రాష్ట్ర అధికారుల నుంచి భద్రతా పరిస్థితిపై హెచ్చరికలు వచ్చినట్టు ఆయన పేర్కొన్నారు. ప్రమాదాలను నివారించేందుకు తక్షణ సాంకేతిక జోక్యాలు, నీటిమట్టం దిగువన అండర్‌వాటర్ పరిశీలనలు, మరమ్మత్తు పనులను వేగవంతం చేయాలని ఆయన ఆదేశించారు. సంగారెడ్డి జిల్లాలో ఉన్న సింగూర్ డ్యామ్ పై 2025 మధ్యకాలం నుండే రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఆయన తెలిపారు. ఆ సమయంలో నిర్వహించిన అంచనాల్లో ఎంబాంక్మెంట్‌లో చీలికలు, స్లోప్ ఎరోషన్, రివెట్‌మెంట్ నష్టం, ప్లంజ్ పూల్ సమస్యలు వెలుగులోకి వచ్చాయన్నారు. ఇవి దిగువ ప్రాంతాల్లో వరద ముప్పుకు దారితీసే అవకాశాలపై ఆందోళనలు రేకెత్తించాయన్నారు. 29.91 టీఎంసీల స్థూల సామర్థ్యం గల ఈ రిజర్వాయర్ ప్రతీ సంవత్సరం హైదరాబాద్‌కు 6,7 టీఎంసీల నీటిని సరఫరా చేస్తోందని ఆయన తెలిపారు. డ్యామ్ భద్రత విషయంలో పూర్తి బలోపేతం జరిగే వరకు అధిక ప్రమాదం కలిగించే ఆపరేషన్లు నిలిపివేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బండ్ దిగువన నీటిని పూర్తిగా వదలకుండా దాగి ఉన్న నష్టాలను గుర్తించేందుకు సోనార్ పరీక్షలు మరియు అండర్‌వాటర్ సర్వేలు చేపట్టి 2,3 రోజుల్లో నివేదిక సమర్పించాలని ఆయన అధికారులను ఆదేశించారు. త్వరలోనే స్వయంగా ఆనకట్టను సందర్శిస్తానని ప్రకటించిన ఆయన, ఒకే సీజన్‌లో పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు, పంటల విరామం రాకుండా చూడాలన్నారు. ఇదే సమయంలో సింగూర్ కాలువ లైనింగ్ పనుల పురోగతిని కూడా మంత్రి సమీక్షించారు. మొత్తం 13 కి.మీ.లో 9 కి.మీ. పూర్తయ్యాయి; మిగిలిన 4 కి.మీ.ను అత్యవసరంగా పూర్తి చేయాలని ఆదేశించారు. గత ఆగస్టులో నిల్వలను భద్ర పరిమితులకు కట్టడి చేసి, నియంత్రిత నీటి విడుదలలు ప్రారంభించినప్పుడు ఆనకట్టపై ముప్పు స్థాయి పెరిగిందని, డిసెంబర్ నాటికి దశలవారీగా ములుగు జిల్లాలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలన్నారు. అదేవిధంగా పాలెం వాగు గేట్లు,రెగ్యులేటర్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. పాలెంవాగు పరిస్థితిని క్షేత్రస్థాయిలో పర్యటించి పూర్తిస్థాయిలో అధ్యయనం చేసి నివేదికను సమర్పించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల నిర్మాణాలకు గాను అవసరమైన భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం 5,000 కోట్ల నిధులు విడుదల చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. జూన్ 2 వ తేదీ వరకు భూసేకరణ పూర్తి చేయాలని నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులను వేగవంతం చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అధ్యక్షతన సింగూరు ప్రాజెక్టు డ్యాం సేఫ్టీ పై రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, మైనింగ్, ఉపాధి కల్పన శాఖ, మెదక్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి, ఇరిగేషన్ శాఖ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ఈ. శ్రీధర్, ఇరిగేషన్ శాఖ ముఖ్య అధికారులు, , ఇంజనీరింగ్ శాఖ ముఖ్య అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం జరిగింది. సమావేశంలో రాష్ట్రంలో ఎంతో ప్రతిష్టాత్మకమైన సింగూరు డ్యాం సేఫ్టీ పై రాష్ట్ర మంత్రులు దామోదర్ రాజనర్సింహ ఉత్తమ్ కుమార్ రెడ్డి వివేక్ వెంకటస్వామిలు చర్చించారు.

# 4 దశల్లో ఆరోగ్యశాఖ కార్యక్రమాలు

**అమరావతి :** కూటమి ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత రాష్ట్రంలో పెట్టుబడులు, ఉద్యోగాలు, మౌలిక సదుపాయాల కల్పన ఊపందుకుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ఆయా అంశాలపై బుధవారం నాడు అసెంబ్లీలో సీఎం చంద్రబాబు నాయుడు సుదీర్ఘంగా వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగిస్తూ.. 'విద్యాశాఖలో ఐటీని వినియోగించుకున్న అనంతరం ఏఐను సైతం వినియోగించుకుంటున్నారు. మధ్య తరగతి, పేదవారికి యూనివర్సల్ హెల్త్ కవరేజి తేవడంతోపాటు ప్రతి ఒక్కరికీ రూ.2.50లక్షల ఇన్సూరెన్స్ ఎన్డీయే ప్రభుత్వం చేసింది. పేద వారికి వైద్యం కోసం ప్రతి ఒక్కరికీ రూ.20లక్షల వరకూ ఖర్చు చేయడానికి సిద్ధం. పీపీపీ కింద కాలేజీల నిర్మాణం చేస్తున్నాం. ప్రతి నియోజకవర్గంలో 100 పడకల ఆస్పత్రులు ఏర్పాటు చేస్తాం అని అన్నారు. పీపీపీ అంటే ప్రైవేట్ కాదు.. పబ్లిక్ ప్రైవేటు పార్ట్‌నర్‌షిప్ మాత్రమే. మాతృభాషలోనే ప్రాథమిక విద్య ఉండాలి. అందుకే దానిని మనం ప్రోత్సహిస్తున్నాం గత పాలనలో చాలా పరిశ్రమలు రాష్ట్రాన్ని విడిచి వెళ్లిపోయాయి. బ్రాండ్ పోతే చాలా కష్టం. ఆర్బీఐ ఇటీవల ఒక పబ్లికేషన్ ఇచ్చారు. అయితే దీని ప్రకారం మన రాష్ట్రంలో చిన్న పరిశ్రమలు తగ్గిపోయాయి. గత ప్రభుత్వం గంజాయిని ప్రోత్సహించింది తప్ప ఒక్క డీఎస్సీ, ఒక్క కానిస్టేబుల్ ఉద్యోగం కూడా ఇవ్వలేదు. 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని మాట ఇచ్చాం.. దాన్ని నిలబెట్టుకుంటాం. మంత్రి నారా లోకేశ్ నేతృత్వంలోని ఉద్యోగాలు కల్పించే కమిటీ చాలా బాగా పనిచేస్తోంది. టూరిజానికి పరిశ్రమల స్థాయి కల్పించాం. నియోజకవర్గానికి ఒక పారిశ్రామిక పార్క్ పెడుతున్నాం. ఎంఎస్‌ఎంఈలలో సుమారు 2.40లక్షల వరకూ ఉద్యోగాలు వచ్చాయి. ప్రభుత్వ ఉద్యోగాలు 30,500కు పైగా ఇచ్చాం. రాష్ట్రంలో ఇప్పటివరకూ 6,28,327మందికి ఉద్యోగాలు ఇచ్చాం అన్నారు. 20నెలల్లో టీడీపీ, జనసేన, బీజేపీలు ఒకే మాటగా నిలబడ్డాయి. ఒక్క రూపాయికి విశాఖలో భూమి కేటాయించాలన్నప్పుడు నేను ఆలోచించా. అయితే మొదట టీసీఎస్‌కు ఇచ్చాం. ఈ నిర్ణయంతో అనేక మార్పులు వచ్చాయి. గత 20 నెలల్లో అనేక కంపెనీలు విశాఖకు క్యూ కట్టాయి. ఆర్సెలర్ మిట్టల్ 69 వేల కోట్ల ఫేజ్ వన్‌ను ప్రారంభిస్తారు. అందుకు మార్చి 26న భూమి పూజ చేస్తాం. ఏప్రిల్ నెలలో విశాఖలో గూగుల్‌కు భూమి పూజ చేస్తాం. ఇకపై ఎవ్వరూ ప్రభుత్వం వద్దకు వచ్చే అవసరం లేకుండా వారికి ఇవ్వాల్సిన మొత్తాన్ని ఆన్‌లైన్‌లోనే అందిస్తాం. అతిథి దేవోభవ మన విధానం.... టూరిజం మా ప్రయారిటీ' అని చెప్పారు.

# రాజ్యసభకు నితీశ్ కుమార్?

ప్రస్తుతం ఎన్డీయే ఆధ్వర్యంలోని ఉమ్మడి ప్రభుత్వం కొలువుదీరి ఉంది. బిహార్‌లో నితీష్ కుమార్ (జేడీయూ) సీఎంగా కొనసాగుతున్నారు. ఒప్పందంలో భాగంగా ఆయనకు సీఎం పదవి దక్కింది. కానీ, కూటమిలోని బీజేపీకి ఎక్కువ అసెంబ్లీ స్థానాలున్నాయి. 243 అసెంబ్లీ స్థానాలకుగాను ఎన్డీయేకు 202 సీట్లున్నాయి. అందులో అత్యధికంగా బీజేపీకి 89, ఆ తర్వాత జేడీయూకు 85, కూటమిలోని మిగతా పార్టీలకు 28 సీట్లు దక్కాయి. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి పదవి నుంచి నితీష్ తప్పుకొంటారనే ప్రచారం జరుగుతోంది. ఆయనను రాజ్యసభకు పంపాలని జేడీయూ, బీజేపీ భావిస్తున్నట్లు తెలుస్తోంది. పార్టీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం దీనికి కావాల్సిన ప్రక్రియను ఇప్పటికే పూర్తి చేశారు. జేడీయూ కూడా దీనిపై అంగీకారం తెలిపింది. రాజ్యసభకు నితీష్ నామినేషన్ వేసేందుకు తగిన పత్రాలు కూడా సిద్ధమయ్యాయి. ఆయన సంతకం పెడితే చాలు.. నామినేషన్ వేసేందుకు రంగం సిద్ధమైంది. బిహార్ నుంచి జేడీయూ తరఫున రెండు రాజ్యసభ స్థానాలకు అవకాశం ఉంది. అందులో రామనాథ్ ఠాకూర్‌ను ఒక అభ్యర్థిగా ఖరారు చేశారు. రెండో అభ్యర్థి విషయంలో సస్పెన్స్ కొనసాగుతోంది. ఈ రెండో స్థానంలోనే నితీష్ రాజ్యసభకు వెళ్లే అవకాశం ఉంది. నితీష్ దీనికి పూర్తిగా అంగీకరిస్తే గురువారం నాడే నామినేషన్ దాఖలు చేస్తారు. ఇదే జరిగితే నితీష్ బిహార్‌లో చేపట్టబోయే మలిదశ 'సమృద్ధి యాత్ర' వాయిదా పడొచ్చు. ఈ యాత్ర ఈ నెల 8న ప్రారంభం కావాలి. నితీష్ రాజ్యసభకు వెళ్తే సీఎం పదవికి రాజీనామా చేయాల్సి ఉంటుంది. దీంతో బిహార్‌కు కొత్త ముఖ్యమంత్రిని ఎన్నుకోవాలి. ఈసారి ఆ స్థానాన్ని కూటమిలో అత్యధిక స్థానాలున్న బీజేపీ తీసుకుంటుంది. ఆ పార్టీ అభ్యర్థి నూతన సీఎం అవుతారు. రాష్ట్ర రాజకీయాల నుంచి నితీష్ జాతీయ రాజకీయాల్లోకి అడుగుపెట్టాలనుకోవడం కూడా ఆయన రాజ్యసభకు వెళ్లాలని నిర్ణయించుకోవడానికి కారణమని తెలుస్తోంది.

# అదనంగా ఐపీఎస్‌లను కేటాయించండి

(మొదటి పేజీ తరువాయి)

సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. అందుకోసం అమిత్ షా నివాసానికి ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి చేరుకున్నారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలు చర్చించినట్లు తెలుస్తోంది. సీఎం వెంట తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి, ఎస్ఐబీ ఐజీ సుమతి, ఇంటెలిజెన్స్ అదనపు డైరెక్టర్ విజయ్ కుమార్ ఉన్నారు. ఇటీవల పలువురు మావోయిస్టు అగ్రనేతలు దేవ్ జీ అలియాస్ తిప్పిరి తిరుపతి, మల్లా రాజిరెడ్డి, నూనె నర్సింహరెడ్డి తదితరులు తెలంగాణ ప్రభుత్వం ఎదుట లొంగిపోయారు. ఈ విషయాన్ని సిఎం రేవంత్, డిజిపిలు కేంద్రహోంమతం÷–రి అమిత్ షాకు వివరించినట్లు తెలుస్తోంది. తెలంగాణకు సంబంధించి నక్సల్స్ నిర్మూలన జరిగిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అమిత్ షా సిఎం రేవంత్‌ను, డిజిపి బృందాన్ని అభినందించారు. దేశంలో మావోయిస్టులు నిర్మూలించేందుకు కేంద్రం నిర్దేశిరచుకున్న లక్ష్యం ఆపరేషన్ కగార్ మరికొద్ది రోజుల్లో ముగియనుంది. అలాంటి వేళ.. మార్చి మొదటి వారంలో అగ్రనేతలంతా ఒకేసారి తెలంగాణ ప్రభుత్వం ఎదుట లొంగిపోవడం దేశవ్యాప్తంగా చర్చ జరిగింది. అలాగే మావోయిస్ట్ పార్టీ కార్యదర్శి గణపతి అలియాస్ ముప్పాళ్ల లక్ష్మణ రావు నేపాల్‌లో ఉన్నారంటూ వార్త కథనాలు వెలువడ్డాయి. ఆయన ప్రస్తుతం వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్నారని సదరు కథనాల్లో స్పష్టం చేశారు. ఆయన్ని స్వదేశం తీసుకొచ్చేందుకు తెలంగాణ పోలీసులు ఇప్పటికే రంగంలోకి దిగారాంటూ ప్రచారం సాగుతోంది. ఇంకోవైపు దశాబ్దాలుగా అజ్ఞాతంలో ఉన్న గణపతి లొంగిపోవాలంటూ ఆయన సోదరుడు ఇప్పటికే మీడియా ద్వారా కోరిన విషయం విదితమే. ఈ మావోయిస్ట్ అగ్రనేతలు ఆసిఫాబాద్ అడవుల్లో పోలీసులు ఎదుట లొంగిపోయారు. వీరి లొంగుబాటులో తెలంగాణ పోలీసులు అత్యంత కీలకంగా వ్యవహరించారనే ప్రచారం సాగుతోంది. అలాంటి వేళ.. సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో డీజీపీతోపాటు సుమతి, విజయ్ కుమార్‌లను అమిత్ షా స్వయంగా అభినందించారని తెలుస్తోంది.

# ఎట్టకేలకు ఉత్కంఠకు తెర...

న్యూఢిల్లీ: కాంగ్రెస్ పార్టీలో రాజ్యసభ అభ్యర్థుల ఎంపికపై గత కొద్దిరోజులుగా నెలకొన్న తీవ్ర ఉత్కంఠకు ఎట్టకేలకు తెరపడింది. ఎన్నో మల్లగుల్లాలు, సుదీర్ఘ చర్చల అనంతరం కాంగ్రెస్ అధిష్టానం తెలంగాణ నుంచి బరిలో నిలిచే ఇద్దరు రాజ్యసభ అభ్యర్థులను ఖరారు చేసింది. పార్టీ సీనియర్ నేత, ప్రముఖ న్యాయవాది అభిక్ మను సింఘ్వీతోపాటు, రాష్ట్రానికి చెందిన సీనియర్ నేత వేం నరేందర్‌రెడ్డికి అవకాశం ఇచ్చింది. అభ్యర్థుల ఎంపిక వ్యవహారం కొలిక్కిరాగానే, కాంగ్రెస్ అధిష్టానం పెద్దలు స్వయంగా వేం నరేందర్‌రెడ్డికి ఫోన్ చేసి ఈ విషయాన్ని తెలియజేయడంతోపాటు అభినందనలు తెలిపారు. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఖరారైన అభ్యర్థులు గురువారం తమ నామినేషన్లను దాఖలు చేస్తారు.

**ఆ మూడు పేర్ల చుట్టే తిరిగిన చర్చ**

అభ్యర్థుల ఖరారుకు ముందు ఢిల్లీ వేదికగా ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకున్నాయి. అభ్యర్థి ఎంపికకు సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా ఢిల్లీకి చేరుకున్నా, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, పార్టీ సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ తదితర కీలక నేతలు అందుబాటులో లేరు. దీంతో సీఎం వారితో జూమ్ యాప్ ద్వారా ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ వర్చువల్ మీటింగ్‌లో ప్రధానంగా మూడు పేర్ల చుట్టే సుదీర్ఘంగా చర్చలు జరిగాయి. వేం నరేందర్‌రెడ్డి, దొమ్మాటి సాంబయ్య, వినయ్‌కుమార్ పేర్లను అధిష్టానం తీవ్రంగా పరిశీలించింది.

**నెగ్గిన రేవంత్ పట్టు !**

ఈ జూమ్ మీటింగ్‌లో అభ్యర్థి ఎంపిక విషయంలో కాంగ్రెస్ అధిష్టానానికి, రాష్ట్ర నాయకత్వానికి మధ్య చర్చ జరిగింది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే.. వినయ్‌కుమార్‌కు అవకాశం ఇస్తే బాగుంటుందనే వైఖరితో ఆయన వైపు మొగ్గు చూపినట్టు తెలిసింది. అయితే, సీఎం రేవంత్‌రెడ్డి మాత్రం తనకు అత్యంత సన్నిహితుడైన వేం నరేందర్‌రెడ్డికి ఈసారి ఎలాగైనా అవకాశం ఇవ్వాల్సిందేనని గట్టిగా పట్టుబట్టారు. రాష్ట్ర రాజకీయ సమీకరణాలు, పార్టీలో ఆయన సీనియారిటీని ఈ సందర్భంగా సీఎం వివరించినట్టు సమాచారం. సుదీర్ఘ చర్చల అనంతరం సీఎం పట్టుదలకే అధిష్టానం గౌరవం ఇచ్చింది. వేం నరేందర్‌రెడ్డి వైపే మొగ్గుచూపి, జాతీయ కోటాలో అభిషేక్ మను సింఘ్వీతో కలిపి ఆయన పేరును ఖరారు చేసింది.

# జైలు నుంచి విడుదలయిన బాల్క సుమన్

**మంచిర్యాల :** బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఆదిలాబాద్ జైలు నుంచి బెయిల్‌పై విడుదలయ్యారు. మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపల్ ఎన్నిక సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బాల్కసుమన్ సహా బీఆర్ఎస్ నాయకులపై పెట్టిన అక్రమ కేసులోజిల్లా సెషన్స్ కోర్టు సోమవారం బెయిల్ మంజూరు చేయడంతో ఆయన బయటకొచ్చారు. బాల్క సుమన్‌తో పాటు రాజారెడ్డి, అనిల్, లక్ష్మీకాంత్ బెయిల్‌పై విడుదలయ్యారు. ఈ సందర్భంగా బాల్క సుమన్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మున్సిపల్ ఛైర్‌పర్సన్, వైస్ ఛైర్‌పర్సన్ ఎన్నిక సందర్భంగా క్యాతనపల్లి మున్సిపల్ ఆఫీసుకు వెళ్తుండగా పోలీసులు అడ్డుకున్నారని తెలిపారు. మంత్రి వివేక్ వెంకటస్వామి కాన్వాయ్‌ను ఎలా పంపించారని అడిగితే పోలీసులు తమపై లాఠీ చార్జి చేశారని పేర్కొన్నారు. వాళ్లు దాడి చేస్తే.. మాపైనే రివర్స్‌లో కేసు పెట్టారని మండిపడ్డారు. ఈ ఘటనలో 22 మందిపై అక్రమ కేసులు పెట్టారని చెప్పారు. క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలో కేవలం 7 స్థానాల్లో మాత్రమే గెలిచిన కాంగ్రెస్ పార్టీకి మున్సిపల్ పీఠం ఎలా వస్తుందని మండిపడ్డారు. ప్రజా తీర్పును మంత్రి వివేక్ గౌరవించడం లేదని విమర్శించారు. జిల్లాలోని కలెక్టర్ నుంచి తహశీల్దార్ వరకు ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఉద్యోగుల్లా కాకుండా విశాఖ ఇండస్ట్రీస్ ఉద్యోగులుగా పనిచేస్తున్నారని ఎద్దేవా చేశారు. క్యాతనపల్లి మున్సిపాలిటీలో వికృత క్రీడ ప్రారంభించారని బాల్క సుమన్ అన్నారు. జైలు లోపల కూడా తమను ఇబ్బంది పెట్టారని వెల్లడించారు. నిన్న హోలీ, ఇవాళ నా కొడుకు పుట్టిన రోజు.. ఈ టైమ్‌లో నన్ను ఇంట్లో లేకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఎప్పుడూ కక్ష సాధింపు చర్యలకు దిగలేదని తెలిపారు. అందర్నీ కలుపుకుపోయాం తప్ప.. కక్ష సాధింపు చేయలేదని స్పష్టం చేశారు. నన్ను జైలులో పెట్టారు కదా.. ఇప్పుడు కడుపు మంట తగ్గిందని అనుకుంటున్నా అని అన్నారు. క్యాతనపల్లి మున్సిపల్ చైర్మన్ ఎన్నికను ఇప్పటికైనా సవ్యంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.

# యంగ్ ఇండియా స్కూల్స్ టెండర్లలో అవినీతి

ప్రభుత్వ పనితీరుపై హరీష్ రావు మీడియాతో మాట్లాడుతూ.. యంగ్ ఇండియా స్కూల్స్‌లో ఎవరికి ఎక్కువ టెండర్లు ఇచ్చారో అన్ని ఆధారాలు ఉన్నాయన్నారు. పరిపాలనలో ముఖ్యమంత్రికి పట్టు రావడం లేదని.. మేము ప్రతిపక్షంగా సక్సెస్ అయ్యామని పేర్కొన్నారు. ఖమ్మంకు కేటీఆర్ వెళ్లారు.. ఇప్పుడు స్థలాలు ఇస్తాం.. ఇండ్లు కట్టిస్తాం అన్నారు. నేను శారదా పీఠం వెళ్లాను.. అది ఆపుతున్నాం అన్నారు. దేవాదుల ప్రాజెక్టు వెళ్లాం. వెంటనే ముఖ్యమంత్రి కూడా వెళ్లారు. హెల్త్ సిటీకి వెళ్లాం ప్రతి దానికి మేము వెళ్లాక స్పందిస్తున్నారని హరీష్ రావు మండిపడ్డారు. జర్నలిస్టుల హెల్త్ స్కీంను గాలికి వదిలేశారని.. మేము ఉన్నప్పుడు ప్రత్యేక జీవో ఇచ్చాం. ఉద్యోగులకు ఎలా ఉండేదో అలానే జర్నలిస్టులకు ఉండేదని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి మేనల్లుడి మనుషులు నియో పోలీస్‌లో అక్రమ మైనింగ్ చేస్తున్నారు. మొబైల్ క్రషింగ్ ప్లాంట్‌కు మాత్రమే నిబంధనలుండగా ఫిక్స్డ్ క్రషింగ్ ప్లాంట్ నియోపోలీస్‌లో పెట్టారు. ల్యాండ్ లీజుకు ఇస్తే 6 నుంచి 7 శాతం ఫీజు కట్టాలి.

# కాంగ్రెస్‘తో పేదల జీవితాల్లో వెలుగులు

## టీపీసీసీ సభ్యులు అయిళ్ల శ్రీనివాస్ గౌడ్

**ఆమనగల్లు, మార్చి 04 (అక్షర గళం):** కాంగ్రెస్ పాలనతో పేదల జీవితాల్లో వెలుగులు నిండుతున్నాయని టీపీసీసీ సభ్యులు అయిళ్ల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. కడ్తాల్ మండలం మైసిగండి గ్రామంలో జర్పుల సోనా బిచ్య నాయక్ నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ గృహప్రవేశానికి బుధవారం ఆయన హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేసిందన్నారు. నియోజకవర్గానికి సంక్షేమ పథకాలు తీసుకువచ్చి ప్రతిఒక్కరికీ అందించడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్రూం, గృహలక్ష్మి పథకం ద్వారా గృహాలు అందిస్తామని మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేసిందన్నారు. వారి మోసాలను గుర్తించిన ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించడంతో అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేసి గృహ ప్రవేశాలు చేస్తున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహా, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ ప్రేమ జవహర్లాల్, ఉప సర్పంచ్ హీరా సింగ్, వార్డు సభ్యులు సుమన్, చందన్,



రాజు, బన్సీ, మాజీ వార్డు సభ్యులు తులసి రామ్, పత్య, సాయికుమార్, బుజ్జా నాయక్, చందు, కిషన్ నాయక్, రతన్, శివ, రాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## గద్దర్ విగ్రహ ఆవిష్కరణ వేదికను పరిశీలించిన

# అడ్వకేట్ శర్మ, బృంగి ఆనంద్‌కుమార్

**కల్వకుర్తి మార్చి 4 (అక్షరగళం) :** కల్వకుర్తి పట్టణంలోన మార్చి 8న ప్రారంభించబోతున్న ప్రజాయుద్ధ నౌక గద్దర్ విగ్రహ సభ వేదికను బుధవారం పరిశీలించారు.రాష్ట్రస్థాయి ముఖ్య అతిథులు, కళాబృందల యొక్క సందడితో కళాత్మకంగా సభ నిర్వహించబోతున్నామని గద్దర్ విగ్రహం నిర్మాణ కమిటీ చైర్మన్ అడ్వకేట్ శర్మ పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో గోపాల్, నర్సిములు , సంజీవ, శేఖర్ ,రజిత, సదానంద గౌడ్ పాల్గొన్నారు.



## ఆర్యవైశ్యులు రాజకీయంగా రాణించాలి

**ఆమనగల్లు, మార్చి 04 (అక్షర గళం):** ఆర్యవైశ్యులు వ్యాపార రంగంలోనే కాకుండా రాజకీయంగా రాణించాల్సిన అవసరం ఉందని ఆర్యవైశ్య సంఘం కల్వకుర్తి మండల అధ్యక్షుడు గంధం కిరణ్ ప్రకాష్ అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం అధ్వర్యంలో ఇటీవల పదవి బాధ్యతలు చేపట్టిన ఆమనగల్లు 5వ వార్డు కౌన్సిలర్, ప్రముఖ సంఘ సేవకులు పాపిశెట్టి రాము ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదగాలని, ప్రజాసేవలో ముందుండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో దాచేపల్లి శ్రీనివాసులు, గంప శ్రీనివాసులు, పూరి రమేష్, రాకేష్, హరీష్, శివ, శ్రీధర్, నరసింహ, ప్రభాకర్, ఇరువంటి రమేష్, శ్రీను నాయక్, లక్ష్మీపతి నాయక్, జూలూరి ప్రకాష్, భుజంగం, రమేష్ యాదవ్, ఖండియా ప్రేమ్ కుమార్ తదితరులు ఉన్నారు.

# అగ్ని ప్రమాదంలో నష్టపోయిన బాధితులకు అండగా ఉండి ఆదుకుంటా

## ::: బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్



అక్షర గళం, కుత్బుల్లాపూర్ :అగ్ని ప్రమాదంలో నష్టపోయిన బాధితులకు అండగా ఉండి ఆదుకుంటానని బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లి ప్రధాన రహదారిలోని కేజీఆర్ కన్వెన్షన్ వద్ద గల బాచుపల్లి ప్రధాన రహదారి పక్కన గల ఫర్నిచర్ దుకాణాలలో అర్ధరాత్రి సంభవించిన అగ్ని ప్రమాదంతో రోడ్డున పడ్డ ఫర్నిచర్ షాప్ బాధితులను బుధవారం ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ పరామర్శించి



బాధితులను ఓదార్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవనోపాధి కోసం చిన్న చిన్న దుకాణాలను ఏర్పాటుచేసి వ్యాపారాలు నిర్వహిస్తున్న వీరికి ఇలాంటి ఆకస్మాత్తు ప్రమాదాలు తీవ్ర ఆస్తి నష్టాన్ని కలిగించాయన్నారు.ఈ ఘటనపై జిల్లా ఉన్నతాధికారులతో చర్చించి బాధితులకు నష్టపరిహారం అందేలా చర్యలు చేపట్టి వారిని అందుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ ధన్ రాజ్ యాదవ్, పార్టీ అధ్యక్షులు రంగారాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్ రవికిరణ్, గాజుల సుజాత, స్థానిక నాయకులు సాంబశివరెడ్డి, శ్రీకర్ గుప్తా, ప్రదీప్, వైఎస్, కురుమూర్తి, అంజన్ కుమార్, రవీందర్ బాబు, జయరాజ్, మహిళా నాయకురాలు లలితా రెడ్డి, క్రిష్ణ మంజరి తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీలో చేరిన మేడ్చల్ జిల్లా ఫిషరీష్ కార్పొరేషన్ చైర్మన్ మన్నె రాజు

**అక్షర గళం, కుత్బుల్లాపూర్:** ప్రజా పాలనలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ , మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ సమక్షంలో కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి , మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మన్నే రాజు బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా భూపతి రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో పాత కాంగ్రెస్ నాయకులకు ప్రాధాన్యత ఇస్తూ కొత్త నాయకులను కలుపుకొని నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, కొంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రశాంత్ గౌడ్, మాజీ కార్పొరేటర్ కేఎం గౌరీష్, సీనియర్ నాయకులు ముత్యంరెడ్డి, రషీద్, లక్ష్మ రెడ్డి, బట్ట పాలకృష్ణ, మైసి గారి శ్రీనివాస్, ఆలేటి శ్రీనివాస్, సంజీవరెడ్డి పాల్గొన్నారు.



# కలెక్టరు గారూ... రైతులకు న్యాయం చేయండి

**ఆమనగల్లు, మార్చి 04 (అక్షర గళం):** రైతుల పొలాల గుండా 765 కేవీ హైటెన్షన్ విద్యుత్ స్తంభాలు,తీగలు వేయడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి అన్నారు. కడ్తాల్ మండలం, పలు గ్రామాల మీదుగా 765కేవీ బీదర్ - మహేశ్వరం నూతన విద్యుత్ లైన్ ఏర్పాటుతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. హైటెన్షన్ విద్యుత్ తీగల ఏర్పాటుతో నష్టపోతున్న రైతులకు న్యాయం చేయాలని బుధవారం రైతులతో కలిసి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ చంద్రారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైటెన్షన్ విద్యుత్ లైన్ల ఏర్పాటుతో వ్యవసాయ భూముల వినియోగాన్ని ప్రభావితం చేస్తుందని, పంట ఉత్పత్తిపై కూడా ప్రభావం చూపుతుందని అన్నారు. కడ్తాల్ గ్రామం శరవేగంగా అభివృద్ధి చెందుతుండడంతో గ్రామానికి సమీపాన విద్యుత్ లైన్ ఏర్పాటుతో అభివృద్ధి ఆగిపోతుందని తెలిపారు. ఈ మేరకు రైతులకు న్యాయం చేసే విధంగా పై చర్యలు తీసుకుంటామని జాయింట్ కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. హైటెన్షన్ విద్యుత్ లైన్ల ఏర్పాటుతో రైతులు తమ పొలాలను వ్యవసాయానికి వినియోగించుకోకపోగా, క్రయవిక్రయాలకు కూడా వీలు లేకుండా తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హై టెన్షన్ స్తంభాలు మరియు విద్యుత్ తీగల ఏర్పాటుతో నష్టపోతున్న రైతులకు న్యాయం జరిగేంతవరకు రైతుల పక్షాన పోరాడతామని, రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కడ్తాల్ మాజీ ఉప సర్పంచ్ కడారి రామకృష్ణ ,గుదే రాములు యాదవ్,గూడూరు జంగా రెడ్డి,గూడూరు పెంటారెడ్డి,క్యాతిక కృష్ణయ్య కందికంటి శ్రీరాములు, గుదే పర్వత్ కుమార్ యాదవ్, గిరి యాదవ్, గోరేటి శ్రీశైలం,గోరేటి చంద్రశేఖర్,జంగయ్య,యాదయ్య,కేశవులు,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.




# భవిష్యత్‌కు ‘పది‘ పునాది

**ఆమనగల్లు మార్చి 04 (అక్షర గళం):** విద్యార్థుల భవిష్యత్ ను మార్చేది పదో తరగతి అని యువ నాయకులు ఎంగలి శ్రీధర్ అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 120 మంది విద్యార్థినీలకు శివశక్తి యూత్ ఆధ్వర్యంలో పరీక్ష సామాగ్రిని అంద జేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీధర్ మాట్లాడుతూ.. విద్యార్థి జీవితంలో పదో తరగతి మొదటి మెట్టు అన్నారు. విద్యార్థులు ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. మీ స్థితిని, గతిని మార్చేది పదో తరగతి ఫలితాలన్నారు. ప్రతి విద్యార్థి ఉత్తమ ఫలితాలు సాధించాలంటే అన్ని సబ్జెక్టులపై పట్టు సాధించాలన్నారు. పరీక్షల్లో ఫలితాలు సాధించి ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రామలక్ష్మి, శివశక్తి యూత్ కమిటీ సభ్యులు జజ్జేల నవీన్, గుండ్రాతి కుమార్ గౌడ్, జటావత్ తరుణ్, గుద్దేటి శివ, జటావత్ అరుణ్, గుద్దేటి శివ, సందర్శ గౌడ్, సూర్య ప్రకాష్, కార్తీక్ గౌడ్, మణికంఠ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టును ఆశ్రయించిన అధికార పార్టీ అభ్యర్థి



**ఆమనగల్లు, మార్చి 04 (అక్షర గళం):** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకున్న పలువురు ఓటర్లు ఇటీవల నిర్వహించిన మున్సిపాలిటీ ఎన్నికల్లో సైతం ఓటు హక్కు వినియోగించుకుని పలు వార్డులలో గెలుపు ఓటములను ప్రభావితం చేశారు. దీనిపై అధికార కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి ఏకంగా కోర్టు మెట్లు ఎక్కడం చర్చనీయాంశంగా మారింది. మున్సిపాలిటీ 7వ వార్డులో 956 ఓటర్లు ఉండగా, మున్సిపాలిటీకి సంబంధం లేకుండా వివిధ గ్రామాలకు చెందిన పలువురు ఓటర్లు ఉన్నారని, వారు ఓటు హక్కు వినియోగించుకోవడంతో నా ఓటమికి కారకులయ్యారని కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి కృష్ణ నాయక్ హైకోర్టును ఆశ్రయించారు. ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ అభ్యర్థి కృష్ణ నాయక్ పై బీజేపీ అభ్యర్థి నిరంజన్ 25 ఓట్ల స్వల్ప మెజార్టీతో గెలుపొందారు.

**రికార్డులో లేని ఇంటి నెంబర్ పై ఓట్లు**

మున్సిపల్ రికార్డులో 14-182 ఇంటి నెంబర్ లేదు. కానీ ఆ ఇంటి నెంబర్ పై ఏకంగా 15 ఓట్లు 7వ వార్డులో నమోదయ్యాయి. అదేవిధంగా మంగళపల్లి గ్రామానికి చెందిన వార్డు సభ్యులు కూడా 7వ వార్డులో ఓటరుగా నమోదై, మున్సిపాలిటీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకున్నారు. కొందరు రెండు వార్డులో ఓటు హక్కు వినియోగించుకున్నారని, పూర్తి విచారణ జరపాలని మున్సిపాలిటీ ఓటర్లు పేర్కొంటున్నారు.



# చెడుపై మంచి గెలుపే హోలీ

## :కౌన్సిలర్ పాపిశెట్టి రాము

**ఆమనగల్లు, మార్చి 04 (అక్షర గళం):** చెడుపై మంచి గెలుపునకు నిదర్శనంగా మానవాళి జరుపుకునే గొప్ప పండుగ హోలీ అని ప్రముఖ సంఘ సేవకులు, 5వ వార్డు కౌన్సిలర్ పాపిశెట్టి రాము అన్నారు. పట్టణంలోని ఆయన నివాసానికి చేరుకున్న వెల్దండ మండలం నారాయణపూర్ గ్రామ నాయకులు, ప్రజలతో ఆయన బుధవారం హోలీ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. హోలీ పండుగ సంప్రదాయాలు, ఐక్యత, ఆనందానికి నిదర్శనమన్నారు. ఈ పండుగ ప్రతీ కుటుంబంలో ఆనందం, సుఖశాంతులు నింపాలని ఆకాంక్షించారు. రంగులతో ఒకరినొకరు ఆహ్వానించుకుంటూ స్నేహభావాన్ని పంచుకునే ఈ వేడుక సమాజంలో సామరస్యాన్ని పెంపొందిస్తుందని పేర్కొన్నారు. ప్రజలు సురక్షితంగా, పర్యావరణహితంగా వేడుకలు జరుపుకోవాలని కోరారు. కార్యక్రమంలో శ్రీను నాయక్, శంకర్, హనుమంతు, పాండు, రవి, లచ్చు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# 12వ వార్డు సమస్యలపై కౌన్సిలర్ జగన్ వినతి



**ఆమనగల్లు, మార్చి 04 (అక్షర గళం):** ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు శాంతి నగర్ కాలనీలో మౌళిక వసతుల కల్పనకు కృషి చేయాలని బుధవారం వార్డు కౌన్సిలర్ నాగిళ్ల జగన్ మున్సిపల్ కమిషనర్ శంకర్ నాయక్ కు వినతి పత్రం అందజేశారు. వార్డులో సీసీ రోడ్లు, ఇంటింటి మిషన్ భగీరథ నీటి కనెక్షన్లు, వాటర్ కలెక్షన్ సమస్యలు, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, వీధిలైట్లు, పాత గోడల మరమ్మతులు, ఆసరా పింఛన్ల అంశాలపై వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలని కమిషనర్ కు విజ్ఞప్తి చేశారు.

# ప్రభుత్వ లావణ భూమిలో ప్రజా ప్రయోజనాలకు వినియోగించాలి : ఆకుల సతీష్

**అక్షర గళం, కుత్బుల్లాపూర్ :** నిజాంపేట్ గ్రామం సర్వే నెంబర్లు 233/21, 22, 23, 24, 25, 26లలో ఉన్న దాదాపు 15 ఎకరాల ప్రభుత్వ లావణ భూమిపై భారీ అక్రమాల ప్రయత్నం జరుగుతోందని ఆకుల సతీష్ అరోపించారు. బుధవారం బాచుపల్లి ఎమ్మార్వోవాణిరెడ్డి కి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే నంబర్లలో(233/22) సుమారు 2 ఎకరాల ప్రభుత్వ భూమిని తప్పుడు ఎన్ఓసి ఆధారంగా కల్వకుంట్ల కన్నారావు 2023లో రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు. మిగిలిన 13 ఎకరాల ప్రభుత్వ లావణ భూమిని(233/23,24,25,26,27) అధికార పార్టీ నేతల సహకారంతో ఇద్దరు పెద్ద బిల్డర్లు రూ.5 కోట్ల టోకెన్ అమౌంట్ చెల్లించి త్వరలో స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం అందిందన్నారు. ఈ విషయంపై సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశామన్నారు. సుమారు రూ.300 కోట్ల విలువైన ఈ 13 ఎకరాల ప్రధాన రహదారి పక్కన ఉన్న ప్రభుత్వ భూమిని కబ్జా చేసేందుకు ప్రైవేట్ వ్యక్తులు హైకోర్టులో పలు పిటిషన్లు పెండింగ్‌లో ఉంచారని,గతంలో కల్వకుంట్ల కన్నారావు ఎకరం పైచిలుకు భూమిని ఆక్రమించుకున్నారని,ప్రస్తుతం మిగిలిన 13 ఎకరాల భూమిని నిర్మాణానికి అనుకూలంగా చేస్తామని అధికార పార్టీ నేతలు హామీ ఇవ్వడంతో ఇద్దరు బడా బిల్డర్లు రూ.5 కోట్ల టోకెన్ చెల్లించినట్లు సమాచారం ఉందన్నారు. వెంటనే చిన్నచిన్న షెడ్లు/డబ్బాలు తొలగించి ప్రభుత్వ భూమి మరింత ఆక్రమణకు గురికాకుండా హైడ్రా ద్వారా ఫెన్సింగ్ వేయాలన్నారు. కోర్టులో సరైన కౌంటర్లు దాఖలు చేసి ప్రభుత్వ భూమిని కాపాడాలన్నారు. ఈ



స్థలాన్ని నిజాంపేట్ సర్కిల్ ప్రజల కోసం స్టేడియం, ప్రభుత్వ ఆసుపత్రి లేదా కాలేజీ నిర్మాణానికి కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్, అరుణ్ రావు, నవీన్, రమేష్, పాండు తదితరులు పాల్గొన్నారు

# యూరియా కోసం రోడ్డెక్కిన రైతులు





**వెల్దండ మార్చి 04 (అక్షర గళం) :** వెల్దండ మండల కేంద్రంలోని యాప్ లో యూరియా బుకింగ్ కారణంగా రైతులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని రైతులు రోడ్డెక్కారు బుధవారం హైదరాబాద్ శ్రీశైలం జాతీయ రహదారిపై రోడ్డుపై రైతులు ధర్నా చేపట్టారు పంటకాలం దాటి పోతుందని యూరియా అందించడంలో ప్రభుత్వం విఫలమైందని సరిపడా యూరియా అందుబాటులో ఉండాలని రైతులు డిమాండ్ చేశారు యాప్ లో ఆన్ లైన్ లో కాకుండా పాత పద్ధతిలోనే అడిగిన ప్రతి రైతుకు యూరియా అందించాలని డిమాండ్ చేశారు రైతులు రోడ్డుపై కూర్చోవడంతో వాహనాలు నిలిచిపోయాయి సమాచారం అందుకున్న మండల వ్యవసాయ అధికారిని శోభారాణి ఎస్సై కురుమూర్తి అక్కడికి చేరుకొని రైతులను సముదాయించి రైతులతో మాట్లాడారు ఈ సమస్యను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు

# విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకోవాలి

## భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో ఎదగాలి
## కల్వకుర్తి ఎం ఈ ఓ శంకర్ నాయక్
## తోటపల్లిలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం
## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



**కల్వకుర్తి మార్చి 4 (అక్షరగళం) :** విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకోని భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో విద్యార్థులు ఎదగాలని ఎంఈఓ శంకర్ నాయక్ అన్నారు. కల్వకుర్తి మండల పరిధిలోని తోటపల్లి మండల పరిషత్ పాఠశాల పాఠశాలలో బుధవారం




ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం మరియు పాఠశాల వార్షిక దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ శంకర్ నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు స్వయం అనుభవం కోసమే స్వపరిపాలన దినోత్సవంను నిర్వహించినట్లు అధికారులుగా, ఉపాధ్యాయులుగా తమ పాత్రలపై పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకున్నారని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకుని భవిష్యత్తులో ఉన్నత స్థానంలో నిలవాలని వారు ఆకాంక్షించారు. డీఈవో గాశ్యామ్ కిషోర్, ఎంఈఓ గా ప్రసన్న, హెచ్ఎం గా నందిని, మరి కొంతమంది ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు బోధించారు. వ్యవహరించగా, పలువురు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం వెంకటయ్య, పాఠశాల ఉపాధ్యాయులు ఈదులపల్లి పద్మ, సమీనా బేగం, పాపయ్య, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# ఆర్యవైశ్య మహాసభ వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో ఉస్సాంగా ఉల్లాసంగా హోలీ సంబరాలు

## హోలీ వేడుకల్లో స్టెప్పులేసిన జూలూరి రమేష్‌బాబు



**కల్వకుర్తి మార్చి 4 (అక్షరగళం) :** కల్వకుర్తి పట్టణంలోని శ్రీ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి దేవాలయంలో బుధవారం ఆర్యవైశ్య మహాసభ వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో హోలీ పండుగ వేడుకలు హోరెత్తించాయి. హోలీ పండగను సాంప్రదాయ పద్ధతిన అత్యంత ఆనందోత్సవాల మధ్య ఉల్లాసంగా ఉత్సాహంగా జరుపుకున్నారు. హోలీ సందర్భంగా ప్రత్యేకంగా డీజే ని ఏర్పాటు చేసి ప్రత్యేకంగా ఆర్య వైశ్యులు మహిళలు చిన్న పెద్ద తార్యంమం లేకుండా చిందులేసి ఆనందోత్సవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సేవా సంకల్ప్ కే సి జి ఎఫ్ జూలూరి రమేష్ బాబు స్టెప్పులేసి అలరించారు. రమేష్ బాబు రాకతో హోలీ వేడుకలు మరింత శోభమయంగా మారింది. అనంతరం జూలూరి రమేష్ బాబు మాట్లాడుతూ చెడుపై మంచి ఐక్యతకు ప్రతీకగా ఒకే వేదికపై ఆర్య





వైశ్యులు మహిళలు హోలీ పండుగను జరుపుకోవడం ఆనందాన్ని ఇచ్చిందని రంగుల హోలీ ఆనందాలు ప్రతి ఇంటా సంతోషాలు శాంతి ఐశ్వర్యాలను నింపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళలు ఆర్య వైశ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని హోలీ వేడుకలను ఆనందంగా గడిపారు.



# కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో బి.ఆర్ ఎస్ కి షాక్ కాంగ్రెస్ లో చేరిన సీనియర్ నేత మన్నెరాజు

**అక్షర గళం, కుత్బుల్లాపూర్ :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో బి. ఆర్. ఎస్ పార్టీకి షాక్ తగిలింది. సీనియర్ నాయకులు, మేడ్చల్‌మల్కాజ్‌గిరి జిల్లా మత్స్య శాఖ ,కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నే రాజు బుధవారం బి ఆర్ ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి , టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి ల ఆధ్వర్యంలో టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ,డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేశ్ యాదవ్ ల సమక్షంలో ఆయనకు పార్టీ కండువా వేసి ఘనంగా ఆహ్వానించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల పట్ల వారికీ ఆకర్షితులై ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ పరిణామం కుత్బుల్లాపూర్ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ కార్యక్రమం లో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గ్రంధాలయం చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, కే .ఎం గౌరీష్, లక్ష్మ రెడ్డి, రషీద్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బట్ట పాల కృష్ణ, సిద్దనోల సంజీవరెడ్డి , మైసిగారి శ్రీనివాస్, బైరీ ప్రశాంత్ గౌడ్, ఆలేటి శ్రీనివాస్ రావు, ముత్యం రెడ్డి పాల్గొన్నారు.

# ఉర్కొండ మండలంలో అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్న జనార్దన్ రెడ్డి



కల్వకుర్తి మార్చి 4 (అక్షర గళం) ఊరుకొండ మండల పరిధిలోని కాల్య తండాలో 10 లక్షల రూపాయలతో సిసి రోడ్డు పనులను బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి గురువారం ప్రారంభిస్తారని ఊరుకొండ మండల బిజెపి అధ్యక్షుడు రాజేంద్ర గౌడ్ బుధవారం మీడియాకు. పాలమూరు పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణమ్మ సహకారంతో 10 లక్షల రూపాయల సిసి రోడ్ మంజూరు చేసినందువలనకు ఎంపీ డీకే అరుణకు మండల అధ్యక్షుడు కే రాజేంద్ర గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా నాయకులు మండల పదాధికారులుముఖ్య నాయకులు,కార్యకర్తలు బూత్ అధ్యక్షులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



# మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ని పరామర్శించిన మాజీ మంత్రి మాజీ ఎమ్మెల్యేలు

**కల్వకుర్తి మార్చ్ 4 ( అక్షర గళం) :** కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జైపాల్ యాదవ్ మాతృమూర్తి గూర్కా మంగమ్మ మంగళవారం అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం మాజీ మంత్రి చర్ల కోల లక్ష్మారెడ్డి మాజీ ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్ రెడ్డి మర్రి జనార్దన్ రెడ్డి కడ్తాల్ మండలం చల్లపల్లి గ్రామంలో జైపాల్ యాదవ్ ను పరామర్శించి అనంతరం మంగమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు భగవంతుడు మనో ధైర్యాన్ని ప్రసాదించాలని మంగమ్మకు ఆత్మ శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉన్నారు.

# కలప దుంగలో శ్రీవారి పాదాల ఆకృతి... సినీ నిర్మాత చదలవాడ ఎస్టేట్‌లో అద్భుతం!



ప్రముఖ సినీ నిర్మాత, ఏషియన్ టింబర్ ఎస్టేట్స్ అధినేత చదలవాడ శ్రీనివాసరావుకు సంబంధించి ఒక విశేష సంఘటన చోటుచేసుకుంది. ఇటీవల చెన్నైలో దివంగత ఎన్టీఆర్ నివాసాన్ని కొనుగోలు చేసి మ్యూజియంగా మారుస్తున్న చదలవాడకు, తాజాగా హైదరాబాదు, కొల్లూరులోని తన టింబర్ ఎస్టేట్‌లో అత్యంత ఆసక్తికర అనుభవం ఎదురైంది. ఎప్పటిలాగే గత శనివారం వారి టింబర్ ఎస్టేట్‌లో సిబ్బంది కలప దుంగలను కటింగ్ మిషన్‌పై ఉంచి పనులు చేస్తున్నారు. ఈ క్రమంలో ఒక దుంగను కట్ చేయగా.. ఆ రెండు చెక్క ముక్కలపైనా మనిషి పాదాలను పోలిన ఆకృతి స్పష్టంగా కనిపించింది. ఈ దృశ్యాన్ని చూసిన కార్మికులు ఆశ్చర్యానికి గురయ్యారు. వెంటనే ఈ విషయాన్ని తమ యజమాని చదలవాడ శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లారు. దాంతో, చదలవాడ శ్రీనివాసరావు, ఆయన సోదరుడు తిరుపతిరావు హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. దుంగపై ఉన్న పాదాల ఆకృతులను పరిశీలించి, అవి తమ ఇలవేల్పు అయిన తిరుమల శ్రీవారి పవిత్ర చరణాలేనని భావించి భక్తిపారవశ్యంతో సాష్టాంగ నమస్కారం చేశారు. “మా ఇలవేల్పు ఆ వెంకటేశుడే తన మహిమాన్విత చరణాలతో మా ఇంటిని పవిత్రం చేశాడు. ఇది మా పూర్వజన్మ సుకృతం. ఆ చరణాలను ఇక్కడే ఉంచి నిత్య పూజలతో ఆరాధిస్తాం“ అని శ్రీనివాసరావు తెలిపారు. కాగా, తెనాలికి చెందిన చదలవాడ సోదరుల పేర్లు వెంకటేశ్వరరావు, తిరుపతిరావు, శ్రీనివాసరావు కావడం, శ్రీనివాసరావు భార్య పేరు పద్మావతి కావడం యాధృచ్ఛికమే అయినా.. తాజా ఘటనతో తమకు కలియుగ దైవం వెంకటేశ్వరుడితో ఉన్న అనుబంధం మరింత బలపడిందని వారు భావిస్తున్నారు. చదలవాడ శ్రీనివాసరావు నిర్మాత మాత్రమే కాదు... ఆయనకు భారీ స్థాయిలో కలప వ్యాపారం కూడా ఉంది.

# కల్వకుర్తిలో హోలీ సంబరాలు







**కల్వకుర్తి మార్చి 4(అక్షరగళం) :** కల్వకుర్తి పట్టణంలో హోలీ పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. బుధవారం హోలీ సందర్భంగా పెద్ద ఎత్తున సంబరాలు అంబరానంటాయి. పట్టణంలోని ఆయా పురవీధుల్లో హోలీ వేడుకల్లో యువత మహిళలు చిన్నారులు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ పూసుకుంటూ కేరింతల మధ్య హోలీని ఘనంగా జరుపుకున్నారు. హోలీ సందర్భంగా కొన్నిచోట్ల డీజే లను ప్రత్యేకంగా ఏర్పాటుచేసి సంబరాలలో మునిగితేలారు. ఎక్కడ చూసినా పట్టణములో హోలీ వేడుకలలతో దద్దరిల్లిపోయింది. కల్వకుర్తి పట్టణంలోని సుభాష్ నగర్ కాలనీలో చిన్నారులు సైతం ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ హోలీ శుభాకాంక్షలు తెలియపరుస్తూ శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు. కాలనీలో హోలీ పండుగ వాతావరణం నెలకొన్నది. అదేవిధంగా కల్వకుర్తి పట్టణంలో యువకులు భారీ బైక్ ర్యాలీని నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించి హోలీ వేడుకలు జరుపుకున్నారు.

# వేసవి కాలం అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తత అవసరం: హైడ్రా కమిషనర్ రంగనాథ్

**బాచుపల్లి ప్రమాద స్థలాన్ని పరిశీలించిన రంగనాథ్**

**వేసవిలో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచన**

**ఏళ్లుగా కష్టపడి సంపాదించుకున్న ఆస్తులు ఒక్క ప్రమాదంతో బూడిద అవుతున్నాయన్న రంగనాథ్**

**ఫైర్ సేఫ్టీ నిబంధనలు పట్టించుకోని వారిపై చర్యలు తీసుకునే అధికారం హైడ్రాకు కట్టబెట్టాలని విజ్ఞప్తి**



వేసవి కాలం ప్రారంభమైనందున అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తత అవసరమని హైడ్రా కమిషనర్ రంగనాథ్ సూచించారు. హైదరాబాద్‌లోని బాచుపల్లిలో నిన్న భారీ అగ్ని ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. ప్రధాన రహదారి వెంబడి పలు దుకాణాలు దగ్ధం కాగా, సుమారు రూ. 5 కోట్ల నష్టం జరిగింది. ఈ ప్రమాద స్థలాన్ని రంగనాథ్ పరిశీలించారు. అగ్ని ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వేసవికాలంలో ఇలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అగ్ని ప్రమాదాలు ఎందుకు జరుగుతున్నాయి, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అందరూ అవగాహన పెంచుకోవాలని రంగనాథ్ సూచించారు. తనిఖీలు చేసినంత మాత్రాన అగ్నిప్రమాదాలను నియంత్రించలేమని అన్నారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా ఏంచేయాలనే వాటిని అందరూ పాటించినప్పుడే ఫలితాలు ఉంటాయని అన్నారు. ఏళ్లుగా కష్టపడి సంపాదించుకున్న ఆస్తులు ఒక్క ప్రమాదంతో బూడిద అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అగ్ని ప్రమాదం సంభవించిన ఒక్కో దుకాణంలో రూ.25 లక్షలకు పైగా ఫర్నీచర్ ఉందని నిర్వాహకులు చెబుతున్నారని, మొత్తం 22 దుకాణాలు కాలి బూడిద అయ్యాయని తెలిపారు. ఇది దుకాణ యజమానులకు తీరని నష్టమని ఆయన అన్నారు. నష్టపరిహారం రెవెన్యూ విభాగం చూసుకుంటుందని తెలిపారు. అయితే ప్రమాదాలు నివారించడానికి మనం జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. తనిఖీలతో పాటు ఫైర్ సేఫ్టీ నిబంధనలు పట్టించుకోని వారిపై చర్యలు తీసుకునే అధికారం హైడ్రాకు కట్టబెట్టాలని రంగనాథ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## నా కొడుకు పుట్టినరోజుకు కూడా నన్ను దూరం చేశారు: బాల్క సుమన్

**ఆదిలాబాద్ జైలు నుంచి విడుదలైన బాల్క సుమన్**

**తనపై రివర్స్‌లో అక్రమ కేసులు పెట్టారని మండిపాటు**

**కాంగ్రెస్ నేతల కడుపు మంట తగ్గిందని వ్యాఖ్య**

బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఆదిలాబాద్ జైలు నుంచి బెయిల్‌పై విడుదలయ్యారు. మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మునిసిపల్ ఎన్నికల సందర్భంగా నమోదైన కేసుకు సంబంధించి సుమన్ తో పాటు మరికొందరు నేతలు కూడా జైలు నుంచి బయటకు వచ్చారు. జైలు నుంచి విడుదలైన అనంతరం సుమన్ మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పోలీసులు తమపై లాఠీచార్జ్ చేయడమే కాకుండా, రివర్స్‌లో అక్రమ కేసులు పెట్టారని ఆయన మండిపడ్డారు. కేవలం 7 స్థానాల్లో గెలిచిన కాంగ్రెస్, మున్సిపల్ పీఠాన్ని దక్కించుకోవాలని చూడటం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని విమర్శించారు. జిల్లా అధికారులు ప్రభుత్వ ఉద్యోగుల్లా కాకుండా, మంత్రి వివేక్ వెంకటస్వామి వ్యక్తిగత సిబ్బందిలా పనిచేస్తున్నారని ఎద్దేవా చేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తాము ఎన్నడూ కక్ష సాధింపు చర్యలకు దిగలేదని, తనను జైలులో పెట్టడం ద్వారా అధికార పార్టీ నాయకుల కడుపు మంట తగ్గిందని అన్నారు. హోలీ పండుగ మరియు తన కుమారుడి పుట్టినరోజున కూడా తనను దూరంగా ఉంచారని ఆయన భావోద్వేగానికి లోనయ్యారు.

## చిత్తూరు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయిన ఐదుగురు



చిత్తూరు జిల్లా పలమనేరు సమీపంలో ఈ ఉదయం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం తీవ్ర విషాదాన్ని నింపింది. జాతీయ రహదారిపై అతివేగంగా వెళ్తున్న కారు, ముందు వెళ్తున్న లారీని వెనుక నుంచి బలంగా ఢీకొనడంతో ఈ ప్రమాదం సంభవించింది. ఈ భీకర సంఘటనలో కారులో ప్రయాణిస్తున్న ఐదుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మృతులలో ఇద్దరు పురుషులు, ముగ్గురు మహిళలు ఉన్నట్లు పోలీసులు ధ్రువీకరించారు. ప్రమాద ధాటికి కారు పూర్తిగా నుజ్జునుజ్జు అయిపోయింది. సమాచారం అందుకున్న వెంటనే పలమనేరు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతులంతా కర్ణాటక రాష్ట్రానికి చెందిన వారుగా ప్రాథమిక దర్యాప్తులో తేలింది. డ్రైవర్ నియంత్రణ కోల్పోవడం వల్లే ఈ ఘోరం జరిగినట్లు పోలీసులు భావిస్తున్నారు. ప్రస్తుతం మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. మృతుల పూర్తి వివరాల కోసం కర్ణాటక పోలీసులతో కూడా సంప్రదింపులు జరుపుతున్నారు.

## నాకు స్పీకర్ నుంచి ఎలాంటి నోటీసులు రాలేదు: దానం నాగేందర్

**నెక్లెస్ రోడ్డులో జరిగిన హోలీ వేడుకల్లో పాల్గొన్న దానం**

**స్పీకర్ నుంచి వ్యక్తిగతంగా నోటీసులు రాలేదని వెల్లడి**

**రేపో ఎల్లుండో వెళ్లి తన అభిప్రాయాన్ని స్పీకర్‌కు తెలియజేస్తానన్న దానం**



అనర్హత పిటిషన్లకు సంబంధించి తనకు ఎలాంటి నోటీసులు అందలేదని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. స్పీకర్ నుంచి తనకు వ్యక్తిగతంగా నోటీసులు అందలేదని వెల్లడించారు. నోటీసులు రేపు అందే అవకాశం ఉందని అన్నారు. అయితే రేపో ఎల్లుండో తాను నేరుగా తన అభిప్రాయాన్ని స్పీకర్‌కు తెలియజేస్తానని అన్నారు. నెక్లెస్ రోడ్డులోని పీపుల్స్ ప్లాజాలో నిర్వహించిన హోలీ వేడుకల్లో దానం నాగేందర్ పాల్గొన్నారు. కార్యకర్తలతో కలిసి ఆయన కాసేపు హోలీ ఆడారు. అనంతరం ఇంటికి వెళ్లే సమయంలో ఆయన అనర్హత పిటిషన్ అంశంపై మాట్లాడారు. తన చిన్ననాటి రోజులు గుర్తుకు వచ్చి యువతతో డ్యాన్స్ చేశానని తెలిపారు.

## ఇరాన్ దాడిలో తెలంగాణ వాసికి గాయాలు

**అబుదాబి విమానాశ్రయంలో క్లీనింగ్ సెక్షన్‌లో పని చేస్తున్న రాజేశ్వర్ రావు**

**మిస్సైల్ దాడిలో ఆయన చాతి, కుడి చేతికి గుచ్చుకున్న గాజుపెంకులు**

**వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించిన అధికారులు**



మధ్యప్రాచ్యంలో ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య కొనసాగుతున్న దాడుల ప్రభావం గల్ఫ్ దేశాల్లోని భారతీయులపై పడుతోంది. అబుదాబి ఎయిర్‌పోర్ట్‌పై జరిగిన దాడిలో రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన ఒక వ్యక్తి గాయపడటం స్థానికంగా ఆందోళన కలిగిస్తోంది. వివరాల్లోకి వెళితే... రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన నందెల్లి రాజేశ్వర్ రావు గత నాలుగేళ్లుగా అబుదాబి విమానాశ్రయంలో క్లీనింగ్ సెక్షన్‌లో పని చేస్తున్నాడు. నిన్న జరిగిన మిస్సైల్ దాడి సమయంలో ఎయిర్‌పోర్ట్ అద్దాలు పగిలి, ఆ గాజుపెంకులు రాజేశ్వర్‌రావు చాతి, కుడి చేతికి బలంగా తగిలాయి. తీవ్రంగా గాయపడిన ఆయనను అక్కడి అధికారులు వెంటనే ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం ఆయనను గదికి పంపించినట్లు తన సోదరుడికి సమాచారం అందించారు. అదే సమయంలో ఎయిర్‌పోర్ట్ సమీపంలో జరిగిన దాడుల్లో భారత్, పాకిస్థాన్, బంగ్లాదేశ్‌లకు చెందిన ముగ్గురు వ్యక్తులు మృతి చెందినట్లు కూడా సమాచారం అందుతోంది. ప్రస్తుతం అబుదాబిలో విమాన రాకపోకలు నిలిచిపోవడంతో రాజేశ్వర్‌రావు అక్కడే చిక్కుకుపోయారు. తన భర్త పరిస్థితి తెలుసుకున్న భార్య మీనా తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. యుద్ధ వాతావరణం నెలకొన్న నేపథ్యంలో ప్రభుత్వం స్పందించి, తన భర్తను సురక్షితంగా స్వగ్రామానికి రప్పించాలని ఆమె వేడుకుంటున్నారు.



## బీసీ సంఘాల ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్ పర్సన్ కు ఘనంగా సన్మానం

**కల్వకుర్తి మార్చి 4( అక్షరగళం) :** కల్వకుర్తి మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ కు బుధవారం బీసీ సంఘాల ఆధ్వర్యంలో ఆమె నివాసములో బీసీ ఉద్యోగ సంఘం బీసీ ఉద్యమకారుల సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి పూలమాలలు శాలవాలతో ఘనంగా సన్మానించారు.



## హైదరాబాద్ లో భారీగా కల్తీ నెయ్యి స్వాధీనం

**బంజారాహిల్స్ పరిధిలోని ఒక నివాస ప్రాంతంలో కల్తీ నెయ్యి దందా**

**గుట్టును రట్టు చేసిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు .. 460 కిలోల కల్తీ నెయ్యి స్వాధీనం**

హైదరాబాద్ నగర నడిబొడ్డున సాగుతున్న కల్తీ నెయ్యి దందా గుట్టును టాస్క్‌ఫోర్స్ పోలీసులు రట్టు చేశారు. బంజారాహిల్స్ పరిధిలోని ఒక నివాస ప్రాంతంలో గుట్టుచప్పుడు కాకుండా జరుగుతున్న ఈ వ్యవహారంపై అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో పోలీసులు సుమారు 460 కిలోల కల్తీ నెయ్యిని స్వాధీనం చేసుకున్నారు. దీని మార్కెట్ విలువ సుమారు రూ. 18.26 లక్షల వరకు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. ప్రముఖ బ్రాండ్ల పేర్లతో ఉన్న నకిలీ ప్యాకెట్లు, సీళ్లు, ప్యాకేజింగ్ యంత్రాలను పోలీసులు సీజ్ చేశారు. వినియోగదారులను మోసం చేసేలా ఈ ప్యాకేజింగ్ చేస్తున్నట్లు గుర్తించారు. తక్కువ ధరకు వచ్చే నూనెలు, రసాయనాలు కలిపి ఈ నెయ్యిని తయారు చేస్తున్నట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలింది. స్వాధీనం చేసుకున్న నెయ్యి నమూనాలను ల్యాబ్ పరీక్షల కోసం పంపిన అధికారులు, నిందితులపై కేసులు నమోదు చేసి దర్యాప్తు ముమ్మరం చేశారు.

## పరకాల నుంచే కొండా సురేఖ పోటీ చేస్తారు: కొండా మురళి

**పరకాల తమకు కంచుకోట అన్న కొండా మురళి**

**తన కుమార్తె సుస్మిత తనకంటే ధైర్యవంతురాలని కితాబు**

**కార్యకర్తల రక్షణే ధ్యేయంగా ఆమె పని చేస్తోందని వెల్లడి**



తెలంగాణ మంత్రి కొండా సురేఖ భర్త, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమయ్యాయి. గీసుగొండ మండలం కొమ్మాల లక్ష్మీనరసింహస్వామి జాతరలో పాల్గొన్న ఆయన, పరకాల నియోజకవర్గంపై తన పట్టును చాటుకుంటూ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. పరకాల నియోజకవర్గం తమకు కంచుకోట అని, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కొండా సురేఖ పరకాల నుంచే పోటీ చేస్తారని ఆయన స్పష్టం చేశారు. పరకాల రాజకీయాల్లో తమ కుటుంబానిదే పైచేయి అని ధీమా వ్యక్తం చేశారు. తన కుమార్తె కొండా సుస్మిత తనకన్నా చాలా ధైర్యవంతురాలని, ఎవరినైనా ఎదిరించే సత్తా ఆమెకు ఉందని కొనియాడారు. పార్టీ కార్యకర్తలకు ఏదైనా సమస్య వస్తే సుస్మిత ఊరుకోదని, వారి కోసం ఎంతటి వారినైనా ఎదుర్కొంటుందని చెప్పారు. కార్యకర్తల రక్షణే ధ్యేయంగా ఆమె పని చేస్తోందని మురళి పేర్కొన్నారు.

## రాహుల్ గాంధీకి మంద కృష్ణ మాదిగ లేఖ

**మాదిగ సామాజిక వర్గాన్ని కాంగ్రెస్ అణచివేస్తోందన్న మంద కృష్ణ**

**మాదిగలకు రాజ్యసభ సీటు కేటాయించాలని డిమాండ్**

**సీడబ్ల్యూసీలో ఒక్క మాదిగ కూడా లేరని విమర్శ**



కాంగ్రెస్ పార్టీ మాదిగ సామాజిక వర్గాన్ని రాజకీయంగా అణచివేస్తోందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ నుంచి మాదిగలకు పార్లమెంట్‌లో ప్రాతినిధ్యం లేకుండా చేసేందుకు కుట్ర జరుగుతోందని ఆయన ఆరోపించారు. మాదిగలకు రాజ్యసభ సీటు కేటాయించాలని డిమాండ్ చేశారు. తెలంగాణకు చెందిన మాదిగ సామాజిక వర్గ నేతకు కాంగ్రెస్ పార్టీ తరపున రాజ్యసభ సభ్యుడిగా అవకాశం కల్పించాలని మంద కృష్ణ డిమాండ్ చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి బహిరంగ లేఖ రాశారు. గత లోక్‌సభ ఎన్నికల్లో కూడా మాదిగలకు టికెట్లు ఇవ్వలేదని, ఫలితంగా ప్రస్తుతం పార్లమెంట్‌లో తెలంగాణ నుండి మాదిగల గొంతు వినిపించే వారే లేకుండా పోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీలో ఒక్క మాదిగ కూడా లేకపోవడం వారి పట్ల పార్టీకి ఉన్న వివక్షకు నిదర్శనమని మంద కృష్ణ విమర్శించారు. మాదిగలను కేవలం ఓటు బ్యాంకుగా చూస్తున్నారే తప్ప, పదవుల్లో తగిన వాటా ఇవ్వడం లేదని ఆయన మండిపడ్డారు.

# రేగుపండ్లు తీసుకుంటే కలిగే మార్పులు ఇవే



తీపి, పులుపు, వగరు రుచులు కలగలిసిన రేగు పండ్లు చాలా మందికి ఇష్టమైన కాలానుగుణ ఫలాలు. ఈ కాలంలో వీధుల వెంట బండ్లపై విరివిగా కనిపిస్తాయి. రుచికరంగా ఉండటమే కాకుండా ఆరోగ్యానికి అనేక విధాలుగా ఉపయోగపడతాయని నిపుణులు పేర్కొంటున్నారు. శరీరానికి అవసరమైన పుష్కల పోషకాలు వీటిలో లభిస్తాయని చెబుతున్నారు. మరి, రేగుపండ్లు తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటో తెలుసుకుందాం. రేగుపండ్లలో శరీరానికి హానికరమైన మూలకాలను తొలగించే గుణాలు, వాపును తగ్గించే లక్షణాలు ఉంటాయి. ఇవి శరీరంలో ఏర్పడే హానికర కణాలను అణిచివేసి రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేస్తాయి. ఇందులోని పీచు పదార్థం రక్షణ కణాల ఉత్పత్తికి తోడ్పడుతుంది. ఫలితంగా వ్యాధులను ఎదుర్కొనే శక్తి పెరుగుతుంది. మధుమేహం, హృదయ సంబంధ సమస్యల ముప్పు తగ్గడంతో పాటు జలుబు, జ్వరాల నుంచి కూడా రక్షణ కలుగుతుంది.

### ప్రశాంత నిద్రకు సహాయం

రేగుపండ్లలో ఉండే సహజ పదార్థాలు మెదడును శాంతింపజేసి నిద్రను ప్రోత్సహిస్తాయి. నిద్రలేమితో బాధపడేవారికి ఇవి మంచి సహజ పరిష్కారంగా పనిచేస్తాయి. మానసిక ఒత్తిడి, ఆందోళన ఎక్కువగా ఉండేవారికి రేగుపండ్లు ఉపశమనం ఇస్తాయి. ఈ పండ్లతో తయారుచేసిన కషాయం లేదా పానీయం తీసుకోవడం వల్ల కూడా నిద్ర నాణ్యత మెరుగవుతుందని చెబుతున్నారు. రేగులోని పోషకాలు కణాల అసాధారణ పెరుగుదలను అడ్డుకునే గుణాలు కలిగి ఉంటాయి. పేగులు, గర్భాశయం, అండాశయాలు, రొమ్ము, చర్మం, కాలేయం వంటి భాగాల్లో వచ్చే కేన్సర్‌లను నివారించడంలో ఇవి సహాయపడతాయని పరిశోధనలు వెల్లడించాయి.

### జీర్ణక్రియకు మేలు

ఈ పండ్లలో అధికంగా ఉండే పీచు పొట్ట గోడలను రక్షస్తుంది. హానికర సూక్ష్మజీవుల పెరుగుదలని అడ్డుకుని, కడుపు పుండ్ల నుంచి కాపాడుతుంది. మంచి సూక్ష్మజీవుల వృద్ధికి తోడ్పడి జీర్ణక్రియను సజావుగా ఉంచుతుంది. కడుపులో మంట, అజీర్తి వంటి సమస్యలు తగ్గుతాయి. రేగుపండ్ల రసం నోటి పుండ్లు, గొంతు మంటకు ఉపశమనం ఇస్తుంది. ఆకలిని నియంత్రించి బరువు అదుపులో ఉంచడానికీ దోహదపడుతుంది. రక్తాన్ని శుద్ధి చేసే లక్షణాల వల్ల రేగుపండ్లు చర్మ ఆరోగ్యాన్ని కాపాడతాయి. ముఖంపై ముడతలు, గీతలు రాకుండా చేసి చర్మాన్ని మృదువుగా ఉంచుతాయి. ముందస్తు వృద్ధాప్య లక్షణాలను తగ్గిస్తాయి. ఇందులోని పోషకాలు జుట్టు బలంగా ఉండేలా చేసి రాలడాన్ని తగ్గిస్తాయి.

### ఇతర ఆరోగ్య ప్రయోజనాలు

రేగుపండ్లలో పొటాషియం, ఇనుము, ఫాస్పరస్ వంటి ఖనిజాలు సమృద్ధిగా ఉంటాయి. ఇవి హృదయ స్పందనను, రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి. రక్తకణాల ఉత్పత్తిని పెంచి రక్తహీనతను తగ్గిస్తాయి. కీళ్ల నొప్పులు, ఎముకల బలహీనతతో బాధపడేవారికి ఇవి ఉపశమనాన్ని ఇస్తాయి. ఎముకలను దృఢంగా ఉంచి కీళ్ల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. రక్తప్రసరణ సక్రమంగా జరిగేలా చేసి మానసిక ఒత్తిడి, ఆందోళనను తగ్గిస్తాయి. కాలేయ పనితీరును మెరుగుపరచి సంబంధిత సమస్యలను దూరం చేస్తాయి. గర్భిణులకు వికారం, వాంతులు వంటి ఇబ్బందులు తగ్గించడంలో సహాయపడతాయి. మహిళలు మాసిక ధర్మ సమయంలో ఎదుర్కొనే అధిక రక్తస్రావాన్ని నియంత్రించడంలో ఇవి ఉపయోగపడతాయి.

# గుండె ఆరోగ్యానికి ప్రత్యేక ఆహార విధానాలు నిపుణుల సూచనలు



సాధారణంగా శరీరం బాగానే ఉన్నంత వరకు గుండె గురించి పెద్దగా ఆలోచించం. కానీ ఏదైనా సమస్య తలెత్తినప్పుడు మాత్రం ముందే జాగ్రత్తలు తీసుకుంటే బాగుండేదని అనిపిస్తుంది. అందుకే అలాంటి పరిస్థితులు రాకుండా ఉండాలంటే ముందుగానే మేల్కొని ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా గుండె పనితీరును మెరుగుపరిచే ఆహార అలవాట్లపై దృష్టి పెట్టాలని చెబుతున్నారు.

### గుండెకు మేలు చేసే ఆహారం

బరువు తగ్గడం లేదా శారీరక దృఢత్వం పెంచుకోవడం కోసం చాలామంది ఆహార నియమాలు పాటిస్తుంటారు. అయితే హృదయ ఆరోగ్యం కోసం ప్రత్యేకమైన ఆహార విధానాలు కూడా అవసరమని నిపుణుల అభిప్రాయం. పండ్లు, ఆకుకూరలు, సంపూర్ణ ధాన్యాలు, పప్పులు, గింజలు, విత్తనాలు, మంచి కొవ్వులు కలిగిన చేపలను ఆహారంలో చేర్చుకోవడం ఎంతో ప్రయోజనకరం. అదే సమయంలో ఉప్పు, చక్కెర, అధిక కొవ్వు పదార్థాలు, తయారుచేసిన ఆహారాలను తగ్గించడం చాలా అవసరం.

### మధ్యధరా ప్రాంతాల ఆహార పద్ధతి

మధ్యధరా సముద్ర తీర ప్రాంతాల ప్రజలు అనుసరించే సంప్రదాయ భోజన అలవాట్ల ఆధారంగా ఏర్పడిన ఈ విధానం ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్యానికి అనుకూలమైనదిగా గుర్తింపు పొందింది. ఇందులో పండ్లు, కూరగాయలు, సంపూర్ణ ధాన్యాలు, చేపలు ప్రధానంగా ఉంటాయి. వంటల్లో ఆలివ్ నూనె వాడటం వల్ల శరీరానికి హానికరమైన కొలెస్ట్రాల్ తగ్గి గుండెకు మేలు జరుగుతుంది. ఈ ఆహార విధానాన్ని అనుసరించే వారిలో రక్తపోటు, రక్తంలో కొవ్వుల స్థాయి, చక్కెర మోతాదు నియంత్రణలో ఉంటాయని అధ్యయనాలు సూచిస్తున్నాయి.

### కాల పరిమిత ఉపవాస పద్ధతి

ఈ విధానంలో ఏం తినాలి కంటే ఎప్పుడు తినాలి అన్నదానికే ఎక్కువ ప్రాధాన్యం ఉంటుంది. రోజులో కొన్ని గంటలు మాత్రమే భోజనం చేసి మిగిలిన సమయం ఉపవాసంగా గడపడం ఇందులో భాగం. దీనివల్ల అధిక బరువు, రక్తపోటు, మధుమేహం వంటి సమస్యలు నియంత్రణలోకి వస్తాయని నిపుణులు చెబుతున్నారు. అయితే ఈ పద్ధతిని ప్రారంభించే ముందు వైద్యుల సలహా తీసుకోవడం మంచిది.

### సమతుల్య ఆహార విధానం

శరీరానికి అవసరమైన కార్బోహైడ్రేట్లు, ప్రోటీన్లు, కొవ్వులు, విటమిన్లు, ఖనిజాలు సరైన మోతాదులో లభించే విధంగా తీసుకునే ఆహారమే సమతుల్య భోజనం. తాజా పండ్లు, కూరగాయలు, సంపూర్ణ ధాన్యాలు రక్తప్రసరణను మెరుగుపరచడంతో పాటు బరువు నియంత్రణలో సహాయపడతాయి.

### రక్తపోటు నియంత్రణకు ప్రత్యేక ఆహారం

రక్తపోటును తగ్గించడమే లక్ష్యంగా రూపొందించిన ఈ శాస్త్రీయ ఆహార విధానం గుండె ఆరోగ్యానికి అత్యంత ప్రయోజనకరమైనదిగా భావిస్తారు. పొటాషియం, కాల్షియం, మెగ్నీషియం వంటి ఖనిజాలు ఇందులో సమృద్ధిగా ఉంటాయి. ఇవి గుండెను బలంగా ఉంచడంతో పాటు రక్తపోటును అదుపులోకి తెస్తాయి. సంపూర్ణ ధాన్యాలు, తక్కువ చక్కెర కలిగిన పండ్లు, ఆకుకూరలు, పప్పులు శరీరానికి అవసరమైన పోషకాలను అందిస్తాయి.



## మెదడు చికిత్సలో మైక్రాన్ స్థాయి పరిశోధనలు

# వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులకు దారి

**మానవ శరీరంలోని గుండె, కళ్ల వంటి అవయవాలను వైద్యులు అత్యంత సూక్ష్మ స్థాయిలో పరిశీలిస్తూ చికిత్సలు అందిస్తున్నారు. అయితే అదే స్థాయిలో మెదడును చూడగలిగే పరిజ్ఞానం ఇప్పటివరకు పరిమితంగానే ఉంది. కపాలంలో దాగి ఉన్న ఈ ముఖ్యమైన అవయవంపై లోతైన సూక్ష్మ పరిశోధనలు చాలా తక్కువగా జరిగాయి. ఈ లోటును పూడ్చే దిశగా మద్రాసు ఐఐటీ ముందడుగు వేసి కీలక పరిశోధనల్లో పురోగతి సాధిస్తోంది. మెదడు లోపలి కణజాలాల అమరిక, వాటి ప్రవర్తనపై జరుగుతున్న ఈ అధ్యయనాలు వైద్య రంగానికి కొత్త దిశ చూపుతున్నాయి.**

### సుధా గోపాలకృష్ణన్ బ్రెయిన్ కేంద్రం కీలక పాత్ర

మద్రాసు ఐఐటీ లోని సుధా గోపాలకృష్ణన్ బ్రెయిన్ కేంద్రం అత్యంత ప్రాముఖ్యమైన పరిశోధనలను చేపడుతోంది. మెదడులోని అంతర్గత పొరల్లో కణజాల నిర్మాణం ఎలా ఉంటుంది? ఆరోగ్యవంతులలో, వ్యాధిగ్రస్తులలో కనిపించే మార్పులేంటి? అన్న అంశాలను అత్యంత సూక్ష్మంగా పరిశీలిస్తున్నారు. కణజాల స్థాయిలో త్రిమితీయ చిత్రాలను రూపొందిస్తూ విశ్లేషణ చేస్తున్నారు. అమెరికాలోని పరిశోధకులతో పాటు వేలూరు క్రిస్టియన్ వైద్య కళాశాల, బెంగళూరు నిమ్హాన్స్, చెన్నై సవిత వైద్య కళాశాల, మెడిస్కాన్ వంటి సంస్థల సహకారంతో ఈ అధ్యయనాలు విస్తరించాయి.

### 450 మెదడుల సేకరణతో లోతైన అధ్యయనం

ప్రస్తుతం సాధారణ స్కానింగ్ పద్ధతుల ద్వారా మెదడును మిల్లీమీటర్ల స్థాయిలో మాత్రమే చూడగలుగుతున్నారు. కానీ ఒక్కో కణ జాలం పరిమాణం ఐదు నుంచి పది మైక్రాన్ల వరకు మాత్రమే ఉంటుంది. ఇది మనిషి వెంట్రుక వెడల్పులో చిన్న భాగం మాత్రమే. ఈ స్థాయిలో మార్పులను గమనించగలిగితేనే ఖచ్చితమైన చికిత్సలు అందించవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఈ లక్ష్యంతో బ్రెయిన్ కేంద్రంలో అ త్యాధునిక చిత్రీకరణ వ్యవస్థలను ఏర్పాటు చేశారు. ఇంజినీరింగ్, వైద్య, సాంకేతిక, ప్రయోగశాల విభాగాలకు చెందిన నిపుణులు కలిసి పనిచేస్తున్నారు. ఇప్పటివరకు పిండ దశ నుంచి అరవై ఏళ్ల వయసు వరకు చెందిన 450 మంది మరణించిన వారి మెదడులను సేకరించి, ప్రత్యేకంగా భద్రపరచి సూక్ష్మంగా పరిశీలిస్తున్నారు.

### వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులకు అవకాశం

మెదడును కణజాల స్థాయిలో పూర్తిగా అర్థం చేసుకోవడం వల్ల నాడీ సంబంధ వ్యాధుల చికిత్సలో అద్భుతమైన మార్పులు సాధ్యమవుతాయని పరిశోధకులు అభిప్రాయపడుతున్నారు. భవిష్యత్తులో కొత్త ఔషధాల అభివృద్ధికి దారి తెరవడంతో పాటు లక్షలాది మందికి ప్రయోజనం కలిగే అవకాశముందని చెబుతున్నారు. వైద్య రంగంతో పాటు వాణిజ్యపరంగా కూడా కొత్త మార్గాలు తెరుచుకుంటాయి. మెదడు చిత్రాల విశ్లేషణ, వైద్య పరీక్షలకు ఇది బలమైన పునాదిగా మారనుంది. ఈ పరిశోధనల్లో భాగంగా తల్లి గర్భంలో ఉన్న పిండం మెదడు వివిధ వారా ల్లో ఎలా అభివృద్ధి చెందుతుందో కణజాల స్థాయిలో త్రిమితీయ పటాల రూప ంలో విడుదల చేశారు. ఇది ప్రపంచంలోనే తొలిసారి చేసిన ప్రయత్నమని పరి శోధకులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం శిశువుల నుంచి వృద్ధుల వరకు మెదడు అంతర్గత నిర్మాణాలను అధ్యయనం చేస్తున్నారు. ఆరోగ్యవంతులలో మెదడు కణజాల స్థాయి ఎలా ఉంటుంది? రేబిస్, కరోనా, అల్జీమర్స్ వంటి వ్యాధుల వల్ల ఎలాంటి మార్పులు వస్తాయి? అనే అంశాలపై లోతైన అంచనాలు వేస్తున్నారు. ఈ ఫలితాలను వచ్చే ఏడాది వెల్లడించే యోచనలో ఉన్నారు.

### మెదడులో డేటా నిల్వ రహస్యంపై అధ్యయనం

మనిషి మెదడు సుమారు రెండు నరకల పెటాబైట్ల సమాచారాన్ని నిల్వ చేసుకునే సామర్థ్యం కలిగి ఉందని అంచనా. అంతటి అపార సమాచారాన్ని ఇంత చిన్న అవయవం ఎలా భద్రపరుస్తోంది? మెదడు నిర్మాణం ఇందుకు ఎలా సహకరిస్తోంది? అన్నది మరో ఆసక్తికర పరిశోధన అంశం. ఈ అధ్యయనాల ఫలితంగా భవిష్యత్తులో అతి తక్కువ స్థలంలో అధిక సమాచార నిల్వ సాంకేతికత అభివృద్ధి చెందే అవకాశాలున్నాయని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. వేగవంతమైన ఫలితాల కోసం కృత్రిమ మేధ సాంకేతికతను కూడా వినియోగిస్తున్నారు.

# యాప్‌లకు ఏఐ ఏజెంట్లు

- శరవేగంగా నియమించుకుంటున్న కంపెనీలు
- 'గ్లోబర్ సీఆర్ఎం లీడర్ సేల్స్‌ఫోర్స్' నివేదికలో వెల్లడి
- రానున్న రెండేండ్లలో ఆయా కంపెనీల్లో కోడ్ జనరేషన్‌కు 100 శాతం ఏఐ వినియోగం



ప్రస్తుతం టెక్నాలజీ రంగంలో కృత్రిమ మేథస్సు (ఏఐ) సంచలనంగా మారిన విషయం తెలిసిందే. ఏఐ ఏడాదిలోనే సాఫ్ట్‌వేర్ కోడ్‌లన్నింటినీ రాసేస్తుందని ఇప్పటికే పలువురు టెక్నాలజీ రంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. మనుషులు అందిస్తున్న కొన్ని సేవలను 'ఏఐ ఏజెంట్లు'గా పిలిచే యంత్రాలే చేయనున్నాయి మరి. ఇక ఆయా యాప్‌లను ఏఐ ఏజెంట్లు అభివృద్ధి చేయనున్నట్టు తాజాగా 'గ్లోబల్ సీఆర్ఎం లీడర్ సేల్స్ ఫోర్స్' తన నివేదికలో తెలిపింది. ఏఐతో ఉద్యోగ నియామకాల్లో సైతం భారీ మార్పులు వస్తాయని ఎక్స్‌పర్ట్స్ చెప్తున్న నేపథ్యంలో దేశంలోని ప్రతీ 10మంది సాఫ్ట్‌వేర్ అభివృద్ధి చేసే లీడర్లలో 9మంది యాప్‌లను అభివృద్ధి చేసేందుకు సంప్రదాయ సాఫ్ట్‌వేర్ టూల్స్‌గా ఏఐ ఏజెంట్లు అవసరమని భావిస్తున్నట్టు రిపోర్టు వెల్లడించింది. దేశంలోని సాఫ్ట్‌వేర్లను అభివృద్ధి చేసే లీడర్లు.. ఏఐ ఏజెంట్లను వేగంగా నియమించుకుంటున్నట్టు రిపోర్టు వెల్లడించింది. రానున్న అభివృద్ధి యుగంలో ఏఐ యంత్రాలు కీలకపాత్ర పోషిస్తాయని తెలిపింది.

### 91 శాతం ఏఐ ఏజెంట్ల నియామకం..

మన దేశంలోని 100మంది, ప్రపంచవ్యాప్తంగా ఉన్న 2 వేలమంది సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ లీడర్లు ఏజెంటిక్ ఏఐపై ఒకేలా తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేసినట్టు ఈ నివేదిక వెల్లడించింది. సాఫ్ట్‌వేర్ల అభివృద్ధి భవిష్యత్తును రూపొందించడంలో ఏఐ సాధనాలు, ఏజెంట్ల ప్రాముఖ్యత పెరుగుతుండటం.. ఏఐ ఆధారిత అభివృద్ధివైపు స్పష్టమైన మార్పును సూచిస్తున్నట్టు అధ్యయనం తెలిపింది. భారత్‌లోని సాఫ్ట్‌వేర్ అభివృద్ధి లీడర్ల అభిప్రాయం ప్రకారం.. రానున్న రెండేండ్లలో 100 శాతం ఆయా కంపెనీల్లోని టీమ్‌లు కోడ్ జనరేషన్‌కు ఏఐని వినియోగించుకుంటాయని రిపోర్టు తెలిపింది. 91 శాతం కంపెనీల్లోని టీమ్‌లు ఏఐ ఏజెంట్లను నియమించుకుంటాయని వెల్లడించింది. ఏఐ ఏజెంట్లను నియమించుకునేందుకు ఆధునిక మౌలిక వసతులు, నైపుణ్యాలు, సామర్థ్యాలను పరీక్షించడం మరింత సవాలుగా మారనుందని 85 శాతం సాఫ్ట్‌వేర్ అభివృద్ధి చేసే లీడర్లు అభిప్రాయపడినట్టు రిపోర్టు తెలిపింది. అయితే ఇందులో 40 శాతం సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ లీడర్లు తమ వద్ద ఏఐ ఏజెంట్లను నియమించుకోవడానికి పరీక్ష సామర్థ్య ప్రక్రియ పూర్తిగా లేదని అభిప్రాయపడినట్టు రిపోర్టు వెల్లడించింది.

### కీలకంగా మారనున్న 'ఏజెంటిక్ ఏఐ'

మనిషి జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేకుండా, స్వతంత్రంగా నిర్దిష్ట పనులను పూర్తి చేసేందుకు ఉపయోగపడే ఏఐ సిస్టమ్‌లను 'అటానమస్ ఏజెంట్లు'గా వ్యవహరిస్తారు. వివిధ పనులు, ప్రక్రియలను ఆటోమేట్ చేసేందుకు వీటిని వినియోగించుకునే విధానాన్ని ఏజెంటిక్ ఏఐగా పరిగణిస్తారు. అయితే డెవలపర్లు కోడ్ రాయడం, డీబగ్గింగ్ వంటి సాధారణ పనుల నుంచి మరింత వ్యూహాత్మకంగా, ప్రభావవంతంగా 'ఏజెంటిక్ ఏఐ' చొరవ చూపనున్నట్టు రిపోర్టు చెప్పింది. డెవలపర్లు లో-కోడ్, నో-కోడ్ సాధనాలతో నడిచే ఏజెంట్లను ఎక్కువగా ఉపయోగిస్తుండగా.. డెవలపర్ల కోడింగ్ సామర్థ్యాలతో సంబంధం లేకుండా.. అభివృద్ధి వేగంగా, సులభంగా, సమర్థవంతంగా మారనుంది.

# లావాదేవీల్లో జాగ్రత్తలు తప్పనిసరి.. పరిమితి దాటితే పన్ను బాదుడు షురూ..!



భారతదేశంలోని బ్యాంకింగ్ రంగంలో ప్రస్తుతం డిజిటల్ విప్లవం కొనసాగుతుంది. ముఖ్యంగా నోట్ల రద్దు తర్వాత తీసుకొచ్చి యూపీఐ చెల్లింపులు కారణంగా లావాదేవీల సంఖ్య గణనీయంగా పెరుగుతుంది. అయితే బ్యాంకు ఖాతా నిర్వహణలో చేసే కొన్ని తప్పుల వల్ల ఆదాయపు చెల్లించాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో బ్యాంకు ఖాతా నిర్వహణలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో? ఓ సారి తెలుసుకుందాం. దేశవ్యాప్తంగా డిజిటల్ లావాదేవీలు పెరుగుతున్నాయంటే ప్రజలు తమ ఆర్థిక నిర్వహణ కోసం పొదుపు బ్యాంకు ఖాతాలను ఎక్కువగా వినియోగిస్తున్నారని అర్థం. అయితే ఆ ఖాతాలకు ఆర్థిక పరిమితి ఉందని అది దాటితే ఆదాయపు పన్ను శాఖ నోటీసులు ఇస్తుందనే విషయం చాలా మందికి తెలియదు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్దేశించిన నిబంధనల ప్రకారం ప్రజలు ఒక ఆర్థిక సంవత్సరంలో తమ పొదుపు ఖాతాలో రూ. 10 లక్షల వరకు నగదు జమ చేయడానికి అనుమతి ఉంటుంది. అయితే ఈ పరిమితిని మించిపోవడం వల్ల ఆటోమెటిక్‌గా పన్ను విధించరు. అయితే ఆదాయపు పన్ను శాఖ అధికారులు మాత్రం నోటీసులు ఇస్తారు. వార్షిక సమాచార రిటర్న్ (ఏఐఆర్) ఫ్రేమ్‌వర్క్ కింద బ్యాంకులు అధిక విలువ కలిగిన నగదు లావాదేవీలను ఆదాయపు పన్ను శాఖకు నివేదించాల్సి ఉంటుంది. మీ డిపాజిట్లు రూ. 10 లక్షల పరిమితిని దాటితే ఆ నిధుల మూలాన్ని మీరు వివరించాల్సి ఉంటుంది. మూలాన్ని అధికారులకు నివేదించడంతో ఇబ్బందులు ఎదురైతే ఆ మొత్తంపై 60 శాతం వరకు పన్ను చెల్లించాల్సి ఉంటుంది. ప్రస్తుత బ్యాంకుల్లో రూ. 50,000 వరకు నగదు డిపాజిట్ల కోసం మీరు మీ పాన్ కార్డును చూపించాల్సిన అవసరం లేదు. ఆ మొత్తాన్ని మించిన ఏదైనా లావాదేవీ చేయాలంటే కచ్చితంగా పాన్ వివరాలను అందించాల్సి ఉంటుంది. ఈ నిబంధన వల్ల లెక్కించని సంపదను పర్యవేక్షించడానికి, అలాగే బ్యాంకింగ్ మార్గాల ద్వారా సంభావ్య మనీలాండరింగ్‌ను అరికట్టడానికి వీలు అవుతుంది. అలాగే ప్రజలు స్మార్ట్‌ఫోన్‌లు, ల్యాప్‌టాప్‌లు లేదా డిజిటల్ కెమెరాలు వంటి అధిక-విలువ కొనుగోళ్లకు రసీదులు, ఇన్‌వాయిస్‌లను నిర్వహించడం కూడా చాలా ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు. ఆదాయపు పన్ను అంచనాల సమయంలో ఈ రికార్డులు కీలకమైన డాక్యుమెంటేషన్‌గా ఉపయోగపడతాయి. ప్రత్యేకించి అలాంటి వస్తువుల విలువ మీరు నివేదించిన ఆదాయానికి అసమానంగా కనిపించినప్పుడు.



## మొదటి నెలలోనే రికార్డు సృష్టించిన భారతదేశపు మొట్టమొదటి ప్రైవేట్ రైలు

భారత రైల్వేలు ఎల్లప్పుడూ భారతదేశ ఆర్థిక వ్యవస్థ, కనెక్టివిటీకి వెన్నెముకగా ఉన్నాయి. ప్రయాణికులను చేరవేయడంతో, సుదూరాలకు వస్తువుల తరలింపును సులభతరం చేయడంలో ఇది ఎప్పుడూ కీలక పాత్ర పోషిస్తోంది. ఒక్కసారి మన రైల్వే గనక ఆగితే.. టోటల్ భారత దేశమే స్తంభించిపోతుంది. అంతటి శక్తివంతమైన వ్యవస్థ మన రైల్వే వ్యవస్థ. రైలు అన్నది కేవలం ప్రయాణికులను చేరవేసే యంత్రం కాదు. అది మన దేశం గుండె చప్పుడు. సిగ్నల్ లైట్ల మధ్య, గ్రామాల నుంచి నగరాలకు, సముద్ర తీరాల నుంచి హిమాలయాలకు, ఒక మనసును మరొక మనసుతో కలుపుతూ సాగుతుంది. ప్రయాణీకుల సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకుని భారతదేశంలో వివిధ రకాల రైళ్లు నడుస్తాయి. భారతీయ రైల్వే నెట్‌వర్క్ ప్రపంచంలో రెండో అతిపెద్ద రైల్వే నెట్‌వర్క్. రైల్వేలు ప్రతిరోజూ 13 వేలకు పైగా రైళ్లను నడుపుతున్నాయి. వీటిలో ప్రతిరోజూ లక్షలాది మంది ప్రయాణికులు ప్రయాణిస్తారు. రైల్వే మంత్రిత్వ శాఖ అమృత్ భారత్ స్టేషన్ పథకాన్ని కూడా ప్రారంభించింది. దీని కింద 1000 కి పైగా రైల్వే స్టేషన్లను హైటెక్‌గా మార్చనున్నారు. అటువంటి పరిస్థితిలో, భారతదేశంలో కూడా ప్రైవేట్ రైళ్లు పరుగులు పెడుతున్నాయి. భారతదేశపు మొట్టమొదటి ప్రైవేట్ రైలు భారత్ గౌరవ్ ఎక్స్‌ప్రెస్.

# పసిడి దిగుమతులు హైజంప్

న్యూఢిల్లీ: బంగారం ధరలు మళ్లీ భగ్గుమన్నాయి. భారత్-పాకిస్థాన్ దేశాల మధ్య యుద్ధమేఘాలు కమ్ముకోవడంతో పెట్టుబడిదారులు తమ పెట్టుబడులను సురక్షితమైన అతి విలువైన లోహాలవైపు మళ్లించడంతో బంగారం ధరలు మళ్లీ లక్ష రూపాయల మార్క్‌ను అధిగమించింది. దేశ రాజధాని న్యూఢిల్లీ బులియన్ మార్కెట్లో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన పదిగ్రాముల పుత్తడి ధర రూ.1,000 ఎగబాకి రూ.1,00,750కి చేరుకున్నది. మంగళవారం ధర రూ.99,750 స్థాయిలో ఉన్నది.గత నెలలో బంగారం ధర రికార్డు స్థాయి రూ.1,01,600 కి చేరుకున్న విషయం తెలిసిందే. ఈ తర్వాతి క్రమంలో అమెరికా-చైనా దేశాల మధ్య ప్రతీకార సుంకాల విధింపు తగ్గుముఖం పట్టడంతో మళ్లీ దిగొచ్చింది. పసిడితోపాటు వెండి మరింత ప్రియమైంది. కిలో వెండి రూ.440 అందుకొని రూ.98,940కి చేరుకున్నది. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర 62.12 డాలర్లు లేదా 1.8 శాతం తగ్గి 3,369.65 డాలర్లు నమోదవగా, వెండి 1.24 శాతం తగ్గి 32.81 డాలర్ల వద్ద ట్రేడవుతున్నది.






## జియోకు పెరిగిన కస్టమర్లు

న్యూఢిల్లీ, మే 7: దేశీయ టెలికం దిగ్గజం రిలయన్స్ జియో కస్టమర్లను ఆకట్టుకోవడంలో దూసుకుపోతున్నది. మార్చి నెలలోనూ 21.74 లక్షల మంది జియో నెట్‌వర్క్ పరిధిలోకి చేరడంతో మొత్తం సంఖ్య 46.97 కోట్లకు చేరుకున్నారని టెలికం నియంత్రణ మండలి ట్రాయ్ వెల్లడించింది.

%అలాగే భారతీ ఎయిర్‌టెల్ పరిధిలోకి 12.50 లక్షల మంది చేరడంతో మొత్తం సంఖ్య 38.98 కోట్లకు చేరుకున్నారు. కానీ, వొడాఫోన్ ఐడియా మాత్రం 5.41 లక్షల మంది మొబైల్ కస్టమర్లను కోల్పోయింది. దీంతో కంపెనీ కస్టమర్ల సంఖ్య 20.53 కోట్లకు పడిపోయారు.

## 2 వేలకు పైగా యూపీఏ లావాదేవీలపై జీఎస్టీ విధించం

రూ.2 వేల కంటే అధికంగా జరిపే యూపీఐ లావాదేవీలపై జీఎస్టీ విధించే ప్రతిపాదనేది తమ వద్దలేదని ఆర్థిక మంత్రిత్వ శాఖ స్పష్టంచేసింది. రెండు వేల రూపాయల కంటే అధిక లావాదేవీలపై జీఎస్టీ విధిస్తారని వస్తున్న వార్తను ఖండించిన ఆర్థిక మంత్రిత్వ శాఖ.. ఈ వార్తలు అబద్ధమని, తప్పుదారి పట్టించేది, ఎటువంటి ఆధారం లేనవని తెలిపింది. ప్రసుత్తం ఇలాంటి ప్రతిపాదనేది ప్రభుత్వం వద్ద లేదని ఆర్థిక మంత్రిత్వ శాఖ వర్గాలు వెల్లడించాయి. యూపీఐ లావాదేవీలు భారీగా పెరుగుతున్నాయని, 2019-20లో రూ.21.3 లక్షల కోట్లుగా ఉన్న లావాదేవీలు..మార్చి 2025 నాటికి రూ.260.56 లక్షల కోట్లకు చేరుకున్నాయి. ప్రభుత్వం డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహించడానికి చర్యలు తీసుకుంటున్నదని పేర్కొన్నారు.

## ఉద్యోగులకు సింగరేణి యాజమాన్యం పిలుపు




హైదరాబాద్, సింగరేణిలో అవినీతి దందాలపై ఉకు పాదం మోపుతామని.. అక్రమారుల గురించి ధైర్యంగా సమాచారం ఇవ్వాలని సంస్థ యాజమాన్యం పిలుపునిచ్చింది. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేసింది. మోసగాళ్ల సమాచారాన్ని కొత్తగూడెం విజిలెన్స్ శాఖ వారి ఫోన్ నంబర్ 94911 44104కు గానీ, విజిలెన్స్ శాఖ మెయిల్ %జఱస్త్రదఏం ంఎఎశ్రీఎఱఅవం. ఖశీఎ%కి గానీ, ఏసీబీకి అందించాలని కోరింది. సమాచారం ఇచ్చిన వారికి పూర్తి రక్షణతో పాటు వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేసింది. ఆధారాలతో అక్రమారులను పట్టించిన వారికి రూ.10 వేల పారితోషకం ఇస్తామని ప్రకటించింది. బదిలీలు, కొత్తగా ఉద్యోగాలకు ఎంపికైన వారిని వైద్య పరీక్షల్లో ఫిట్ చేయించడం, డిప్యూటేషన్లు, ఇంటర్నల్, ఎక్స్‌టర్నల్ పరీక్షల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న సింగరేణి ఉద్యోగిని మంగళవారం ఏసీబీ అధికారులు అరెస్టు చేసిన నేపథ్యంలో సంస్థ ప్రకటన జారీ చేసింది.అమాయకులైన కార్మికులను వంచిస్తున్న ఎవరినైనా సరే సంస్థ ఉపేక్షించబోదని, కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేసింది. గతంలోనూ సింగరేణిలో అక్రమాలకు పాల్పడిన పలువురు ఉద్యోగులపై విచారణ జరిపి డిస్మిస్ చేసిన విషయాన్ని సంస్థ గుర్తుచేసింది. చట్టప్రకారం పలువురిపై చర్యలు కూడా తీసుకున్నట్టు వెల్లడించింది. సింగరేణిని అవినీతి రహిత సంస్థగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒకరూ సహకరించాలని యాజమాన్యం విజ్ఞప్తి చేసింది.




## స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో 5,783 ఉద్యోగాలు

న్యూఢిల్లీ, మార్చి 4: స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్బీఐ)..5,783 మంది జూనియర్ అసోసియేట్ ఉద్యోగులను నియమించుకున్నది. పలు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో బ్యాంకింగ్ కస్టమర్ సర్వీసులు, శాఖల నిర్వహణను మరింత విస్తరించాలనే ఉద్దేశంతో ఈ భారీగా నియామకాలు చేపట్టింది. ఈ తాజా నియామకాలతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 18 వేల మంది సిబ్బందిని రిక్రూట్ చేసుకున్నట్టు అయిందని బ్యాంక్ చైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి తెలిపారు. వచ్చే ఐదు నుంచి ఆరేండ్లలో మొత్తం వ్యాపారం రూ.200 లక్షల కోట్లు లక్ష్యంగా పెట్టుకున్న బ్యాంక్..ఇక నుంచి ప్రతియేటా 16 వేల మంది సిబ్బందిని రిక్రూట్ చేసుకోబోతున్నట్టు ఆయన ప్రకటించారు. ప్రస్తుతం బ్యాంక్‌లో 2.48 లక్షల మంది సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు.



## అలా అంటే కుదరదు కదా!

"నా సినీ ప్రయాణంలో ప్రేమకథలు చాలానే ఉన్నాయి. కానీ ఓ నటిగా నాకు 'తెలుసు కదా' ఇచ్చిన అనుభవం వేరు" అన్నారు కథానాయిక రాశీ ఖన్నా. యువ కథానాయకుడు సిద్ధు జొన్నలగడ్డతో కలిసి ఆమె నటించిన చిత్రమే 'తెలుసు కదా'. శ్రీనిధి శెట్టి మరో కథానాయిక. నీరజ కోన దర్శకులుగా పరిచయం అవుతున్నారు. టి.జి.విశ్వప్రసాద్ నిర్మించిన ఈ చిత్రం ఈనెల 17న ప్రేక్షకుల ముందుకొస్తున్న సందర్భంగా రాశీఖన్నా శనివారం హైదరాబాద్‌లో విలేకర్లతో మాట్లాడుతూ... "నేను ఇప్పటివరకూ తెరపై చూడని ఓ సరికొత్త కథాంశంతో రూపొందిన సినిమానే... 'తెలుసు కదా'. ముక్కోణపు ప్రేమకథే. అయినా ఇందులో ఒక విభిన్నమైన అంశం ఉంది. అదేమిటో తెరపైనే చూసి ఆస్వాదించాలి. నీరజ ఈ కథ చెప్పినప్పుడే నేను చాలా ఆశ్చర్యపోయా. పీపుల్ మీడియా ఫ్యాక్టరీలో నాకు ఇది రెండో చిత్రం. సినిమాకి ఏది కావాలో అది పక్కాగా సమకూర్చే నిర్మాత టి.జి.విశ్వప్రసాద్. చిత్ర పరిశ్రమలో ఏదైనా సరే, దానంతట అదే జరగాల్సిందే. మనం ప్రణాళిక వేసుకున్నంత మాత్రాన అలాగే జరుగుతుందని లేదు. నా దగ్గరికి వచ్చిన కథల్లో ఏది బాగుందనిపిస్తే, వాటిని ఎంపిక చేసుకుని ప్రయాణం చేస్తుంటా. నాకు పురాణాల నేపథ్యంలో కథలంటే ఇష్టం, హారర్ నేపథ్యమున్న కథల్లో నటించడం అన్నా, చూడటం అన్నా ఎంతో ఇష్టం. అలాగని అలాంటి కథల్లోనే నేను నటిస్తానని కూర్చుంటే కుదరదు కదా. ఎప్పుడు ఏ పరిశ్రమలో సినిమాలు చేస్తానన్నది కూడా నా చేతుల్లో ఉండదు. తెలుగులో పవన్‌కల్యాణ్ సినిమా 'ఉస్తాద్ భగత్‌సింగ్' కోసం దర్శకుడు హరీష్‌శంకర్ ఫోన్ చేయగానే మరో మాట లేకుండా సినిమాకి అంగీకారం చెప్పా. ఆ తర్వాతే కథ విన్నా. పవన్‌కల్యాణ్‌తో కలిసి నటించడం గొప్ప అనుభవం.



## వాళ్లందరి కోసం 'కె - ర్యాంప్' చేశా!

కిరణ్ అబ్బవరం : "కొత్త రకమైన స్క్రిప్ట్ కోసమే 'క' సినిమా చేశా. 'కె - ర్యాంప్' మాత్రం నన్ను అభిమానించే ప్రతి ఒక్కరి కోసం చేసిన సినిమా. నా పాత్ర నేటి తరానికి చాలా దగ్గరగా ఉంటుంది" అన్నారు కిరణ్ అబ్బవరం. ఆయన కథానాయకుడిగా... జైన్స్ నాని దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రమే 'కె - ర్యాంప్'. రాజేశ్ దండ, శివ బొమ్మకు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. దీపావళి సందర్భంగా ఈ నెల 18న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకొస్తోంది. శనివారం హైదరాబాద్‌లో ట్రైలర్ ఆవిష్కరణ వేడుక జరిగింది. ఈ సందర్భంగా కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ "ఆవేశంలో యువతరం ఎలా మాట్లాడుతుందో, అలాగే ఇందులో మాట్లాడుతుంటా. ఆ సంభాషణలతో ఎవ్వరికీ ఇబ్బంది ఉండదు. థియేటర్లలో గట్టిగా నవ్వుకుంటారు. కుటుంబం మొత్తానికీ వినోదాన్ని పంచుతుంది. మా సినిమాలతోపాటు, ఈసారి దీపావళికి విడుదలవుతున్న మిగతా చిత్రాలూ విజయం సాధించాలని కోరుకుంటున్నా" అన్నారు. ఈ కార్యక్రమంలో నరేశ్ వీకే, రాజేశ్ దండా, దర్శకుడు జైన్స్ నాని, రచయిత రవి, ఛాయాగ్రాహకుడు సతీశ్ రెడ్డితోపాటు ఇతర చిత్రబృందం పాల్గొంది.



## 'ఇండస్ట్రీలోనే డిజాస్టర్ మూవీ..' అంతటి రాజమౌళి నిరాశపడిన వేళ..

ఎస్.ఎస్.రాజమౌళి కేవలం పేరు మాత్రమే కాదు.. ఇదొక బ్రాండ్. ఆయన మేకింగ్, టేకింగ్‌తో భారతీయ సినిమా, ముఖ్యంగా తెలుగు సినిమాను ప్రపంచవ్యాప్తం చేశారు. ఇన్నేళ్ల సుదీర్ఘ సినీ కెరీర్‌లో ఆయన అపజయం అంటూ చూడలేదు. కానీ, తాను తీసిన ఓ సినిమా విడుదల సందర్భంగా వచ్చిన టాక్ విని నిరాశకు గురయ్యారట. అవును.. మీరు చదివింది నిజమే. ఓ ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని జక్కన్నే స్వయంగా పంచుకున్నారు."బాహుబలి: ది బిగినింగ్' విడుదలైన రోజున వచ్చిన టాక్ విని చాలా నిరాశకు గురయ్యా. అది తొలి పాన్ ఇండియా ఫిల్మ్. తెలుగుతో సహా దక్షిణాది భాషలతో పాటు, ఉత్తరాదిలోనూ విడుదల చేశాం. అమెరికా, యూఏఈ సహా ప్రపంచవ్యాప్తంగా పలు భాషల్లో తీసుకొచ్చాం. ఈ మూవీకి సంబంధించి మాకు ప్రధాన ఆదాయ వనరు తెలుగు రాష్ట్రాలే. ఇక్కడినుంచే ఎక్కువ కలెక్షన్లు వస్తాయని అనుకున్నాం. అమెరికా సహా ఇతర దేశాల్లో మూవీ బాగుందని టాక్ వినిపించింది. కానీ, తెలుగులో షో పడగానే నెగెటివ్ టాక్ బయటకు వచ్చింది. ఫిల్మ్ ఇండస్ట్రీలోనే అతిపెద్ద ఫ్లాప్ మూవీ అని ప్రచారం జరిగింది. ఆ సమయంలో నేను చాలా బాధపడ్డా. ఎందుకంటే నన్ను నమ్మి నా నిర్మాతలు ప్రసాద్ దేవినేని, శోభు యార్లగడ్డ నాతో మూడేళ్ల పాటు ప్రయాణం చేయడమే కాదు, 'బాహుబలి'పై ఎంతో ఖర్చు చేశారు. వారిని ఎలా బయటకు తీసుకురావాలో నాకు అర్థం కాలేదు. ఆ తర్వాత నెమ్మదిగా పాజిటివ్ టాక్ మొదలై, 'బాహుబలి2'పై అంచనాలను పెంచింది" అని రాజమౌళి చెప్పుకొచ్చారు. తాను నిత్య విద్యార్థినని ఎప్పుడూ ఏదోఒకటి నేర్చుకుంటూనే ఉంటానని ఆ సందర్భంగా పంచుకున్నారు. హాలీవుడ్ మేకర్స్ ప్రణాళిక, నిర్వహణ, పని ప్రదేశం, పని సమయం ఇవన్నీ తనకెంతో ఇష్టమని తెలిపారు. తన జీవితంలో ముగ్గురు వ్యక్తులు ఎప్పుడూ స్ఫూర్తి నింపుతారని అన్నారు. 'కష్టపడి పని చేస్తూ, నియమబద్ధ జీవితం గడిపే విషయంలో రామోజీరావుగారు నాకు స్ఫూర్తి. అలాగే, ఎన్ని అవాంతరాలు, ఆకర్షణలు ఉన్నా నిజాయతీ మార్గంలో నడిచే డాక్టర్ జయప్రకాశ్ నారాయణగారు, ఆ తర్వాత అమూల్ ఫౌండర్ డాక్టర్ కురియన్‌లు నాకు స్ఫూర్తి" అని చెప్పుకొచ్చారు. ప్రస్తుతం మహేశ్‌బాబు కథానాయకుడిగా రాజమౌళి ఓ యాక్షన్ అడ్వెంచర్ మూవీ చేస్తున్నారు. ప్రస్తుతం ఈ మూవీ చిత్రీకరణ దశలో ఉంది. మరోవైపు 'బాహుబలి' చిత్రాలను కలిపి 'బాహుబలి: ది ఎపిక్' పేరుతో అక్టోబరు 31న ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు.



## పుష్ప 2 క్రేజ్.. రూ.175 కోట్ల రెమ్యునరేషన్‌తో ఇండియా టాప్ స్టార్‌గా అల్లు అర్జున్!

ఇండియన్ బాక్సాఫీస్‌ను కుదిపేసిన పుష్ప 2 ఓపెనింగ్స్ నుంచే రికార్డుల వర్షం కురిపించింది. సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ మాస్ యాక్షన్ ఎంటర్టైనర్ మొదటి రోజే రూ.290 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసి సెన్సేషన్ క్రియేట్ చేసింది. పుష్ప 2 మొత్తం వసూళ్లు రూ.1800 కోట్లు దాటి, ఇండియన్ సినిమా చరిత్రలోనే ఒక అత్యంత పెద్ద హిట్‌గా నిలిచింది. ఈ ఘన విజయంతో అల్లు అర్జున్ రేంజ్ అంతర్జాతీయ స్థాయికి ఎదిగింది. "పుష్ప అంటే నేషనల్ అనుకుంటివా? ఇంటర్నేషనల్!" అన్న డైలాగ్ నిజంగా అల్లు అర్జున్ కెరీర్‌కు కూడా సరిపోతుంది.. ఇప్పుడిప్పుడే గ్లోబల్ ఫాలోయింగ్ కూడా సంపాదించుకుంటున్న ఐకాన్ స్టార్‌కి మేకర్స్ నుంచి భారీ డిమాండ్ ఉంది. ఆయనతో సినిమాలు చేసేందుకు పోటీపడుతున్నారు. అయితే ఇప్పటికే పుష్ప 2 విజయంతో టాప్ లెవల్‌కి ఎక్కిన బన్నీ, తాజాగా రికార్డ్ రెమ్యునరేషన్‌తో వార్తల్లోకి ఎంటర్ అయ్యాడు. బాలీవుడ్ మీడియాలో వచ్చిన వార్తల ప్రకారం, అల్లు అర్జున్ తమిళ డైరెక్టర్ అట్లీతో చేస్తున్న భారీ బడ్జెట్ సినిమాకి అక్షరాలా రూ.175 కోట్లు రెమ్యునరేషన్‌గా తీసుకుంటున్నాడు. ఇది ఇప్పటివరకు ఇండియన్ హీరోకి లభించిన అత్యధిక పారితోషికం. ఈ రికార్డ్ గతంలో పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ పేరుపైన ఉండగా, ఆయనకు కొన్ని సినిమాలకు రూ.150 కోట్లు రెమ్యునరేషన్‌గా ఇచ్చారు. ఇప్పుడు ఆ మార్క్‌ను బ్రేక్ చేసి, అల్లు అర్జున్ టాప్ స్పాట్‌ను ఆక్రమించాడు. ఈ వార్త తెలిసిన బన్నీ అభిమానులు ఉత్సాహంలో మునిగి తేలుతున్నారు. "ఇది కేవలం ఆరంభం మాత్రమే, రాబోయే సినిమాతో బన్నీ హాలీవుడ్ రేంజ్‌కి వెళ్తాడు" అంటూ కామెంట్లు చేస్తున్నారు. అట్లీ డైరెక్షన్‌లో రూపొందుతున్న ఈ ప్రాజెక్ట్‌పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఒక సౌత్ హీరో, తానెంత టాలెంటెడ్ అనే విషయాన్ని పుష్ప 2తో దేశవ్యాప్తంగా నిరూపించుకున్నాడు.

PUBLISHED BY G.KALPANA AND PRINTED AT YAGNA PRINTERS AND PUBLICATIONS, H.NO 18-105/4, OPP HANUMANPET, MALKAJGIRI(M)MEDCHAL- 500047, MEDCHAL MALKAJGIRI DISTRICT,TELANGANA PUBLISHED FROM H.NO02-66/254, MALLAREDDY NAGAR PHASE 1, GAJULARAMARAM, QUTHBULLAPUR, MEDCHAL-500055, DISTRICT MALKAJGIRI, TELANGANA, EDITOR : G.DAYAKAR REDDY, RNI :TELTEL/2022/83927, PHONE NUMBER 9908293393,040- 45046154